తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | శనివారం-12- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 46 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

# తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

- తుంగతుర్తిలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- 94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇదివరకే కొంతమందికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేసింది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని ద్వారా దాదాపు 11.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. గత ఆరు నెలల కాలంలో ప్రభుత్వం 41 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసింది. తాజాగా పంపిణీ చేయనున్న వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కు చేరుకుంటుంది. వీటి ద్వారా మొత్తం 3.14 కోట్ల మందికి ప్రయోజనం కలగనుంది.

# రామచందర్ రావుకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఎలా ఇస్తారు?

- రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తమ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్న భట్టి
- త్వరలోనే రోహిత్ వేముల చట్టాన్ని తీసుకొస్తామని వెల్లడి
- రోహిత్ కుటుంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని విమర్శ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పీహెచ్డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని ఆయన ప్రశ్నించారు. రోహిత్ మరణానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోకుండా... పదవులు ఇస్తున్న బీజేపీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తమ ప్రభుత్వం విచారణ జరుపుతోందని భట్టివిక్రమార్క తెలిపారు. న్యాయశాఖ దీనిపై పని చేస్తోందని చెప్పారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకొస్తామని వెల్లడిరచారు. రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, రామచందర్ రావుకు రాష్ట్ర అధ్యక్ష పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్ కు ఢల్లీయూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవి ఇచ్చారని మండిపడ్డారు. దేశంలోని దళితులు, ఆదివాసీలకు గౌరవం లేకుండా బీజేపీ వ్యవహరిస్తోందని విమర్శించారు. దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి బీజేపీ పదవులు ఇస్తుందని దుయ్యబట్టారు.

మిగతా 2లో..




# ఇంజనీరింగ్ కాలేజీలకు హైకోర్టు షాక్

- ఫీజుల పెంపుపై సంచలన నిర్ణయిం!
- 6 వారాల్లోగా ఈ వ్యవహారంపై కమిటీ స్పష్టత ఇవ్వాలని హైకోర్టు సూచన

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణలోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలకు హైకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ఫీజులు పెంచాలంటూ దాఖలైన పిటిషన్లను హైకోర్టు ధర్మాసనం తిరస్కరించింది. ఫీజుల పెంపు విషయంలో ఫైనల్ నిర్ణయం తీసుకోవాల్సిందిగా ఫీజుల నియంత్రణ కమిటీ ను ఆదేశించింది. 6 వారాల్లోగా ఈ వ్యవహారంపై కమిటీ స్పష్టత ఇవ్వాలని హైకోర్టు సూచించింది. ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయంపైనే ఫీజుల పెంపు అమలవుతుందని ఉన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో సుమారు 11 ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు గురువారం లంచ్ మోషన్ పిటిషన్ల రూపంలో హైకోర్టును ఆశ్రయించాయి. జస్టిస్ కె. లక్ష్మణ్ ఈ పిటిషన్లపై విచారణ జరిపారు. ఫీజుల పెంపు ప్రతిపాదనలు డిసెంబర్‌లోనే సమర్పించినా ఇప్పటివరకు నిర్ణయం రాకపోవడంపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది.

మిగతా 2లో..

# రాజాసింగ్ రాజీనామాను ఆమోదించిన బీజేపీ హైకమాండ్

- రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడి ఎన్నిక వ్యవహారంపై రాజాసింగ్ అసంతృప్తి
- పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన వైనం
- రాజీనామాను ఆమోదించనట్టు అరుణ్ సింగ్ ప్రకటన



హైదరాబాద్ :

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ గత నెల 30న ఎమ్మెల్యే పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి.. ఆ లేఖను రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి పంపించారు. ఈ క్రమంలో ఈరోజు (శుక్రవారం) రాజాసింగ్ రాజీనామాకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ఆమోదం తెలిపారు. రాజీనామా ఆమోదంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పందించారు. హిందుత్వాన్ని రక్షించాలనే లక్ష్యంతో బీజేపీలో చేరానని.. ఏ పదవి, అధికారం ఆశించి రాజీనామా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు.

మిగతా 2లో..

# కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారు

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో కవితకు ఏం సంబంధం?
- రిజర్వేషన్ల క్రెడిట్ బీఆర్ఎస్ తీసుకోవడం ఏమిటని ప్రశ్నించిన టీపీసీసీ చీఫ్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)




కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని వ్యాఖ్య బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, ఆ ఘనతను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీసుకోవడం ఏమిటని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. ఈ నిర్ణయం వెనుక ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆశయం ఉందని ఆయన పేర్కొన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని అన్నారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు.

మిగతా 2లో..

# అమాయక ప్రజలే వారి టార్గెట్

- ఖరీదైన, గిఫ్ట్‌లు, లాటరీ పేరుతో టోకరా
- ఆటో డ్రైవర్ నుంచి ఏకంగా..

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)




మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ మండలం మన్నెగూడ సమీపంలోని సీత్ల తండాకు చెందిన అంగోతు లచ్చు ఉపాధి కోసం సూర్యాపేటకు పదేళ్ల క్రితం వచ్చాడు. సూర్యాపేటలోని చర్చి కాంపౌండ్‌లో ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ ఏడాది మే 19న అమెరికా నుంచి మాట్లాడుతున్నానని చెప్పుకున్న ఓ మహిళ లచ్చు నాయక్‌కు ఫోన్ చేసింది. చర్చికి వెళ్లే అలవాటున్న లచ్చు కుటుంబానికి తమ మిషనరీ తరపున "బహుమానం" పంపిస్తున్నామని నమ్మబలికింది.

మిగతా 2లో..

# ఆ క్లబ్‌లో అందరూ దొంగలే

- ఎవరున్నా బయటపెడతా..
- హెచ్‌సీఏలో ఎవరు ప్రెసిడెంట్ ఉన్నా అవినీతి జరుగుతోంది
- క్రికెట్ అసోషియేషన్ కార్యదర్శి గురువారెడ్డి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



హెచ్‌సీఏలో గతంలో ఉన్నట్లు ప్రస్తుతం లేదని అలా ఉంటే ప్రతీ సంవత్సరం తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక క్రికెటర్ బయటకి వస్తాడని తెలంగాణ క్రికెట్ అసోషియేషన్ కార్యదర్శి గురువారెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సిటీ వరకే పరిమితం అయిందన్నారు. హెచ్‌సీఏలో ఎవరు ప్రెసిడెంట్ ఉన్నా అవినీతి జరుగుతోందని విమర్శించారు.

మిగతా 2లో..

# నాలాల ఆక్రమణపై చర్యలు

- అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం
- వరుసగా అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం
- నాళాలు ఆక్రమించి కట్టిన పలు కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చివేత

కూకట్‌పల్లి (తెలంగాణ ముచ్చట్లు)

భాగ్యనగరంలో హైడ్రా అధికారుల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వరుసగా అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. శుక్రవారం కూకట్‌పల్లి బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని హబీబ్‌నగర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. నాలాల ఆక్రమణపై చర్యలు తీసుకున్నారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఎన్ఆర్సీ గార్డెన్ ప్రహరీ, మరో ప్రహరీ గోడని కూల్చివేశారు.

మిగతా 2లో..



# కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయిన హరీష్‌రావు

- కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాం
- మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయి
- 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శ
- సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ఎదుట మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం విచారణకు హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు.

మిగతా 2లో..

# రాజాసింగ్ రాజీనామాను ఆమోదించిన బీజేపీ హైకమాండ్

(మొదటి పేజీ తరువాయి)



చివరి శ్వాస వరకు హిందూ సమాజ హక్కల కోసం తన గళం వినిపిస్తూనే ఉంటానని రాజాసింగ్ ట్వీట్ చేశారు. సరిగ్గా 11 సంవత్సరాల క్రితం నేను భారతీయ జనతా పార్టీలో చేరాను. ప్రజలకు సేవ చేయడం, దేశానికి సేవ చేయడం, హిందుత్వాన్ని రక్షించడం అనే లక్ష్యంతో నేను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నాను. బీజేపీ నన్ను నమ్మి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గోషామహల్ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. ఇందుకు బీజేపీ నాయకత్వానికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నా రాజీనామాను ఆమోదించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే కలతో పగలు, రాత్రి పని చేస్తున్న లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల బాధను నేను ఢిల్లీకి తెలియజేయలేకపోవచ్చు. నేను ఈ నిర్ణయం ఏ పదవి, అధికారం లేదా వ్యక్తిగత ఆసక్తి కారణంగా తీసుకోలేదని స్పష్టం చేయాలనుకుంటున్నాను. నేను హిందుత్వానికి సేవ చేయడానికి పుట్టాను. నా చివరి శ్వాస వరకు హిందుత్వం కోసం పని చేస్తూనే ఉంటాను. హిందుత్వం, జాతీయత, సనాతన ధర్మాన్ని రక్షించడానికి నేను ఎల్లప్పుడూ పూర్తి భక్తి, నిజాయితీతో పని చేస్తాను. నా చివరి శ్వాస వరకు సమాజ సేవ, హిందూ సమాజ హక్కుల కోసం నా గొంతుకను వినిపిస్తూనే ఉంటాను. జై శ్రీ రామ్' అంటూ రాజాసింగ్ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు.

# రామచందర్ రావుకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఎలా ఇస్తారు?

(మొదటి పేజీ తరువాయి)



వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని... బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమని చెప్పారు. ప్రతి పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై కూడా భట్టి విక్రమార్క విమర్శలు గుప్పించారు. రోహిత్ వేముల చనిపోతే ఆయన కుటుంబాన్ని కేసీఆర్ కనీసం పరామర్శించలేదని విమర్శించారు. యూనివర్సిటీల సంక్షేమాన్ని ఏ రోజూ పట్టించుకోలేదని మండిపడ్డారు.

# ఆ క్లబ్‌లో అందరూ దొంగలే

(మొదటి పేజీ తరువాయి)



ఐపీఎల్ నిర్వహణ కోసం బీసీసీఐ ప్రతీ సంవత్సరం హెచ్‌సీఏకు రూ.100 కోట్ల వరకు ఇస్తుందని ఆయన వెల్లడిరచారు. దాదాపు ఇప్పటి వరకు రూ.170 కోట్లు గోల్ మాల్ జరిగిందని ఆరోపించారు. విజిలెన్స్ వారు విచారణ చేయడం.. తర్వాత సీఐడీ ఎంటర్ అవ్వడంతో పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఫేక్ క్లబ్ క్రియేట్ చేయడం, డాక్యుమెంట్లు సృష్టించడం అంతా బయటపడిరదని గురువారెడ్డి అన్నారు. ఎలక్షన్ కమిషన్ సంపత్ కుమార్ ఎలా ఇతనిని పోటీ చేయించారని ప్రశ్నించారు. జగన్మోహన్ రావు అనహర్హుడని వ్యాఖ్యలు చేశారు. క్లబ్‌లో ఉన్నవారు ఎందుకు సహకరించారని నిలదీశారు. బీసీసీఐ ఇచ్చే గ్రాంట్‌ను గ్రౌండ్‌ల అభివృద్ధికి, క్రీడాకారులకు ఉపయోగించాలి కానీ దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. జస్టిస్ నాగేశ్వర రావు చెప్పిన వివరాల ప్రకారం అంతకు ముందు నేర చరిత్ర ఉన్నవాళ్ళని కూడా విచారించాలని డిమాండ్ చేశారు. ఏ క్లబ్ కూడా సొంతంగా నడపట్లేదని స్పష్టం చేశారు.




# ఇంజనీరింగ్ కాలేజీలకు హైకోర్టు షాక్

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి మూడేళ్లకోసారి కాలేజీలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఉన్నా అలా చేయలేదని కోర్టు మండిపడిరది. కమిటీలో 15 మంది సభ్యులు ఉన్నా.. నిర్ణయం తీసుకోవడంలో జాప్యం ఎందుకు అని నిలదీసింది. ఫీజుల పెంపు విషయాన్ని ముందే ఎందుకు వెంటాడలేకపోయారు? కౌన్సెలింగ్ అయిపోయిన తర్వాతే పిటిషన్లు వేయడం ఎందుకు?'' అంటూ కళాశాలలను కూడా కోర్టు ప్రశ్నించింది. కాలేజీల తరఫున న్యాయవాది మాట్లాడుతూ.. ఫీజుల పెంపు ప్రతిపాదనలు డిసెంబర్‌లో సమర్పించామనీ. మార్చిలో సమావేశమై వాటిని ఆమోదించిందని చెప్పారు. కానీ ప్రభుత్వం తరఫున న్యాయవాది మాత్రం, కొన్ని కాలేజీలు గతేడాది కంటే 70 నుంచి 90 శాతం వరకు భారీగా ఫీజులు పెంచాలని కోరుతున్నట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం హైకోర్టు కాలేజీలు వేసిన పిటిషన్లను తిరస్కరిస్తూ.. ఆరు వారాల్లోగా నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి సిఫారసులు పంపాలంటూ ఆదేశించింది. ఈ తీర్పుతో ప్రస్తుతానికి విద్యార్థులు, తల్లిదండ్రులకు కొంత ఊరట లభించినప్పటికీ, ఫీజుల పెంపు తుది నిర్ణయం మాత్రం, ప్రభుత్వాల చేతుల్లోనే ఉందన్నది గమనించాల్సిన విషయం.

# కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారు

(మొదటి పేజీ తరువాయి)

బీసీ రిజర్వేషన్లకు బీఆర్ఎస్ పార్టీకి, కవితకు ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. తాము చేసిన పనికి ఆమె క్రెడిట్ తీసుకోవడం ఏమిటని నిలదీశారు. కవితను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ పదేళ్లు ఏం చేశారో చెప్పకుండా ఆమె బీసీ పాట పాడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ గాంధీ అజెండా, రేవంత్ రెడ్డి నిబద్ధత అని ఆయన స్పష్టం చేశారు.







# నాలాల ఆక్రమణపై చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఏడుమీటర్ల నాలా ఆక్రమణకు గురైందని గుర్తించిన అధికారులు.. సదరు అక్రమ నిర్మాణాలనూ కూల్చివేశారు. నాలాలోని చెత్త, వ్యర్థాలని హైడ్రా సిబ్బంది తొలగించారు. నాలాలు ఆక్రమించి కట్టిన ప్రహరీలు, పలు కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. శుక్రవారం ఉదయం నుంచే హైడ్రా అధికారులు పోలీస్ బలగాల సంరక్షణలో హబీబ్‌నగర్ ప్రాంతానికి చేరుకుని ముందుగా నాళా పక్కన ఉన్న నిర్మాణాలను కూల్చివేశారు. ప్రజలు అడ్డుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. హైడ్రా సిబ్బంది జేసీబీలతో కొన్ని గంటలపాటు ఈ కూల్చివేతలని కొనసాగించారు. ఈ నిర్మాణాలను ఎందుకు కూల్చివేస్తున్నామనే దానిపై ప్రజలకు హైడ్రా అధికారులు వివరించారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు పడాల్సి వస్తుందని హైడ్రా అధికారులు వెల్లడిరచారు. కాగా, హైదరాబాద్‌లో గడిచిన రెండు దశాబ్దాలుగా నాళాలపై అక్రమ నిర్మాణాలు భారీ స్థాయిలో వెలిశాయి. నీటి ప్రవాహం సాఫీగా సాగాల్సిన ప్రాంతాల్లో పలు కట్టడాలతో నాళాలు పూర్తిగా పూడిపోతున్నాయి. నాళాల్లోని మురుగు నీరు బయటకు పోకుండా కొంతమంది నిర్మాణాలు చేపడుతున్నారు. యథేచ్ఛగా అక్రమార్కులు నిబంధనలని ఉల్లంఘిస్తున్నారు. నాళాలు పూడిపోవడంతో పలు ప్రాంతాలు వర్షాకాలంలో వరదలకు గురవుతున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు వస్తోండటంతో చర్యలు చేపట్టారు.

# అమాయక ప్రజలే వారి టార్గెట్

కలలో కూడా ఊహించని బహుమతి వస్తుందని తెలవడంతో లచ్చు ఆశలకు రెక్కలొచ్చాయి. బహుమతి వస్తుందని సంబురపడుతుండగానే మరుసటి రోజు, ఢల్లీనుంచి మాట్లాడుతున్నామని అమెరికా నుంచి వచ్చిన బహుమానం పొందాలంటే ఎయిర్‌పోర్టులో రూ. 20 వేలు చెల్లించాలని బ్యాంక్ అకౌంట్ నెంబర్‌ను మరో కేటుగాడు ఇచ్చాడు. దీంతో ఇది నిజమేనని నమ్మిన లచ్చు .. ఉన్న కొద్ది పాటి డబ్బును వారి ఖాతాలో వేశాడు. లచ్చు తమ వలలో చిక్కాడని భావించిన సైబర్ గ్యాంగ్ ఆ తర్వాత అసలు నాటకం మొదలెట్టారు. గిఫ్ట్ ప్యాక్‌లో ఏకంగా రూ. కోటి విలువైన డాలర్లు ఉన్నాయని, వాటిని భారత కరెన్సీలోకి మార్చాలంటే రూ. లక్ష ఖర్చవుతుందని చెప్పారు. కోటి రూపాయల విలువైన డాలర్లు వస్తున్నాయనే ఆశతో లచ్చు అప్పు చేసి మరి ఆ లక్ష రూపాయలనూ మోసగాళ్ల ఖాతాలో జమ చేశాడు. కానీ ఇక్కడితో ఆ గ్యాంగ్ ఆగకుండా జూన్ 4న మరోసారి ఫోన్ చేసి గిఫ్ట్ ప్యాక్‌కు ఇన్‌కమ్ ట్యాక్స్, బీమా చెల్లించాలని దీనికి రూ. 3.35 లక్షలు అవుతుందని నమ్మించారు. కోటి డాలర్ల ముందు ఇదెంత అనుకోని ఏమీ ఆలోచించకుండా లచ్చు కుటుంబం సమీప బంధువుల బంగారు నగలను తాకట్టు పెట్టి మరీ ఆ మొత్తాన్ని వారి ఖాతాలో వేశాడు. మొత్తంగా రూ. 4.45 లక్షల రూపాయలు పోగొట్టుకున్నాడు. ఇంత డబ్బు దోచినా ఆ నేరగాళ్ళ ఆశ చావలేదు ఇంకా దోచుకోవాలనే ఆశతో గత జూన్ 5న మరో రూ. 10 లక్షలు కావాలని సైబర్ కేటుగాళ్లు ఫోన్ చేయడంతో లచ్చుకు అనుమానం వచ్చింది. అప్పటివరకు తన బహుమతి సంగతి ఎవ్వరికీ చెప్పని లచ్చు 10 లక్షలు అడిగిన పిదప మోసపోయానని గ్రహించి ఇరుగు పొరుగు వారికి విషయం చెప్పాడు. వెంటనే జూన్ 7న సైబర్ సెల్ నంబర్ 1930కు ఫిర్యాదు చేశాడు. సైబర్ సెల్ సిబ్బంది వెంటనే స్పందించి డబ్బు జమయిన ఖాతాను ట్రాక్ చేసి రూ. 70 వేలను హోల్డ్ చేశారు. ఇది కొంత ఊరటనిచ్చే విషయమైనా మిగిలిన మొత్తాన్ని రికవరీ చేయడం సవాల్ గా మారనుంది.








# కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయిన హరీష్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌లపై ఆరుసార్లు కేబినెట్ ఆమోదం, అలాగే అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని తెలిపారు. మిగిలిన వివరాలు ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వెల్లడిరచారు మాజీ మంత్రి హరీష్‌రావు అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్లు పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు.



ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు... కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీఎంసీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు. సెక్షన్3 విషయంలో ఉమా భారతి, గడ్కరీని కలిశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణానదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు.




# శ్రీ కృష్ణ ప్రసాద్ స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

విద్యార్థులు ఆరోగ్యవంతంగా వుంటేనే ఉన్నత చదువులలో రాణించడానికి సాధ్యమవుతుందని కెపియం స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ అన్నారు. స్కూల్ చైర్ పర్సన్ చొరవ తీసుకుని పేద విద్యార్థులకు వైద్య సమస్యలు రాకుండా రోగాల బారిన పడకుండా పాఠశాలలో ముందస్తుగా వైద్య పరీక్షలు నిర్వహించాలనే సంకల్పంతో గురువారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్యనిపుణులు డా. బి. స్వర్ణ కుమారి, డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్, డా.పరుచూరి వెంకటేశ్వర్రావు, డా. బి. సీతారాం, డాక్టర్ కె. శ్రీధర్ గౌడ్, డా. జి. భార్గవ్, డాక్టర్ ఎం. నాగేశ్వర్ రావు, డాక్టర్ సోహైల్,డాక్టర్ ఎన్. వేణు మాధవరావు గారి ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యూరాలజీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్, కంటి, దంత, గుండెకు సంబంధమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం, కంటి సమస్యలు న్నట్లు గుర్తించిన విద్యార్థులందరికీ మరోసారి కంటి పరీక్షలు నిర్వహిస్తామని వైద్యులు వెల్లడించారు.

విద్యార్థులు ఎత్తుకు తగ్గట్టు బరువు ఉండాలని,ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.పౌష్టికాహారం లోపం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై విద్యార్థులకు వైద్యులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐ కామరాజు , ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట:



హసన్ పర్తి మండల కేంద్రంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, క్యాబినెట్ మంత్రులకు పాలాభిషేకం నిర్వహించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసినందున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గురువారం రోజున జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల కు రిజర్వేషన్లు ఖరారు చేయాలన్న హైకోర్టు తీర్పు నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రి మండలి సమావేశంలో చర్చించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానించడమైనదని విద్య ఉద్యోగం రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గత మార్చి నెలలో జరిగిన సమావేశాల్లో బీసీలకు శాసన సభ ఆమోదించి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి నివేదించిన విషయం తెలిసిందే 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. బీసీ డిక్లరేషన్ సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారంగా మాట నిలబెట్టుకునేందుకు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలుపరిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, 66 వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, హనుమకొండ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్ కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ మేడిపల్లి మదన్ గౌడ్,వీసం సురేందర్ రెడ్డి,వెంకటస్వామి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ చారిత్రాత్మకమైనది

◆ వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:



తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం ఆమోదం తెలపడంతో పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదేశం మేరకు బుధవారం వెల్టూర్ గ్రామంలో ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యే మేఘా రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మిక నిర్ణయమని అన్నారు. తెలంగాణ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల బీసీ సామాజిక వర్గం హర్షం వ్యక్తం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జీ.ప్రేమ్ సాగర్, గ్రామ మాజీ అధ్యక్షుడు ఆర్. జగదీశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుర్వ బాలు చంద్రయ్య, ఈ. దేవదానం, కురువ బీరప్ప, పట్నం సత్యన్నా, జి. వెంకటన్న, ఆవుల వెంకటన్న, బి. చంద్రన్న, పి. మల్లికార్జున్, కె.మన్యం, జియల్. అనంతరెడ్డి, జిఎల్. మహేశ్వర్ రెడ్డి, కావలి వెంకటయ్య, వడ్డే శేఖర్, మిల్లర్ రాజు, కుమ్మరి కొండన్న, దిండు కృష్ణ, రంజిత్ కుమార్ గౌడ్, డి. సాగర్, లాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

◆ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్

ఎల్కతుర్తి,తెలంగాణ ముచ్చట్లు:

ఎస్ఎఫ్ఐ ఎల్కతుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున మండల కేంద్రంలో గల ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ పాఠశాలలోని కొన్ని తరగతి గదులు శిథిలావస్థకు చేరాయని తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని స్థానిక ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి కొత్త తరగతి గదులు నిర్మించాలని,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు బొక్క పార్టీ సల్మాన్ రాజ్, మండల కార్యదర్శి అజయ్ తదితరులు పాల్గొన్నారు.




# మూడు బంగారు పతకాలు సాధించిన గారపాటి సూర్య

◆ మాజీ ఎంపీ నామ అభినందనలు

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, మాజీ దిశా కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ (సూర్య) విద్యారంగంలో అరుదైన ఘనత సాధించారు. 2020 సంవత్సరానికి గాను కాకతీయ యూనివర్సిటీలో టాపర్‌గా నిలిచిన సూర్య, ఇటీవల జరిగిన కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో మూడు బంగారు పతకాలను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు హైదరాబాద్ లో బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావును తన కార్యాలయంలో గారపాటి సూర్య మర్యాద పూర్వకంగా కలిశారు. సూర్య సాధించిన విజయం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు గర్వకారణమని, చదువు ద్వారా యువత ఎంత ఉన్నత స్థాయికి చేరగలరో సూర్య సాధించిన విజయం మంచి ఉదాహరణ అని ప్రశంసించారు. గారపాటి సూర్య చదువుల్లో ఘనాపాటి అని పేర్కొంటూ మూడు బంగారు పతకాలను నామ తన చేతుల మీదుగా మరోసారి సూర్య మెడలో వేసి, అభినందన పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. చదువుతో పాటు సేవా దృక్పథం కలిగి ఉన్న యువకుడిగా సూర్యను అభివర్ణించారు. సూర్య విద్యార్హతలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి అన్నారు. తన లాగే ఓ సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన సూర్య చిన్న వయసులోనే గ్రామ స్థాయిలో నాయకత్వ బాధ్యతలు చేపట్టి, ఉప సర్పంచ్‌గా ప్రజలకు సేవలు అందించటం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారని, గతంలో పదిహేడవ లోక్ సభలో ఎంపీ గా ఉన్నప్పుడు సూర్య దిశా కమిటీ సభ్యునిగా మందలపల్లి గ్రామాభివృద్ధికి కృషి చేసారని గుర్తు చేసుకున్నారు. గారపాటి సూర్య విద్యపై ఉన్న శ్రద్ధ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతోనే ఈ స్థాయికి ఎదగగలిగారని నామ అన్నారు. తన విద్యను సమాజానికి ఉపయోగపడేలా మలచుకోవాలని ఆశయంతో ముందుకు సాగుతున్న సూర్య ఇప్పటికే పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు కంప్యూటర్స్ లో రెండు, ఎలక్ట్రానిక్స్, న్యాయశాస్త్రం లో ఒక్కోటి చొప్పున నాలుగు డిగ్రీలు పూర్తిచేసి ప్రస్తుతం న్యాయశాస్త్రంలో డాక్టరేట్ చేయడం కోసం పరిశోధనలు కొనసాగిస్తున్నానని నామకు తెలిపారు. నామ మాట్లాడుతూ...ఈవిధంగా గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన యువత విద్య, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ఈస్థాయికి ఎదగడం అందరికి ప్రేరణనిచ్చే విషయం అని నామ అన్నారు. ఉమ్మడి జిల్లాలో యువతకు సూర్య ఒక మార్గదర్శకంగా నిలవాలన్నారు. సూర్య మాట్లాడుతూ... తనకి ఈ గుర్తింపు కేవలం తన వ్యక్తిగత శ్రమ వల్ల మాత్రమే కాదు, తన కుటుంబం, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజల మద్దతుతో సాధ్యమైందన్నారు. తనకి మార్గదర్శకుడిగా ఉన్న నామ తో భవిష్యత్ లో సేవా కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉండాలనుకుంటున్నాను అని చెప్పారు. గారపాటి సూర్య ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటూ విద్యతో పాటు తన సేవా దృక్పథాన్ని కొనసాగిస్తున్నారు. ఫీడ్ ద నీడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎందరో అభాగ్యులకు అండగా నిలుస్తూ వారి ఆకలి తీరుస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టిన చదువు ద్వారా సుదూర గమ్యాలను చేరగలమన్న సందేశాన్ని సూర్య విజయగాథ అందిస్తున్నది, నామ ఆశీస్సులతో సూర్య మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# మద్యం తాగి వేధిస్తున్నాడని భర్తను హత్య చేసిన భార్య

వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:




మద్యం తాగి రోజు వేధిస్తున్నాడనే కారణంతో భార్య తన భర్తను కట్టెతో బలంగా కొట్టి హత్య చేసిన సంఘటన పెద్దమందడి మండలం మదిగట్ల గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి కొత్తకోట సిఐ రాంబాబు మీడియాకు వివరాలు వెల్లడించారు. పెద్దమందడి మండలం మదిగట్ల గ్రామానికి చెందిన మనిగిల్ల అలివేల (50) వృత్తి కూలి తన భర్త మణిగిల్ల కోటయ్య (55) ప్రతిరోజు మద్యం తాగి వచ్చి, నాతో గొడవ పెట్టుకుని రోజు నన్ను కొడుతుండేవాడని, రోజులాగే గురువారం మధ్యాహ్నం మద్యం తాగి వచ్చి గొడవ పెట్టుకున్నాడు. అందుకు నేను తాగి వచ్చి రోజు గొడవ పడతావా నిన్ను ఎలాగైనా చంపేస్తే నీ పీడ నాకు వదులుతుంది అని నేను ప్రశాంతంగా ఉంటాను అనుకొని ఇంట్లో ఉన్న కట్టె తీసుకొని భర్త తలపై బలంగా కొట్టి, అంతటితో ఆగకుండా భర్త తలను చేతులతో పట్టుకొని ఇంట్లోని గోడకు గుద్దగా వెంటనే భర్త రెండు చెవుల నుండి రక్తం వచ్చి ఇంట్లోనే బండల మీద కింద పడి చనిపోయాడని వివరాలను వెల్లడించారు. మృతుడి సోదరి తిక్క రాములమ్మ ఫిర్యాదు మేరకు 89/2025 యూఎస్.103(1) బి ఎస్ ఎస్.కింద కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పర్యవేక్షణలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు సూచనలతో సిఐ రాంబాబు, పెద్దమందడి ఎస్ఐ శివకుమార్ యాదవ్ సంఘటన స్థలమును సందర్శించి సాక్షులను విచారించి పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన మణిగిల్ల అలివేల వయస్సు( 50), కులము బోయ,వృత్తి కూలి 11.07.2025 నాడు అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా మృతుడి భార్య తన భర్త మద్యం తాగి వేధిస్తున్నాడని, వేధింపులను భరించలేక తన భర్తను కట్టెతో బలంగా కొట్టి చంపానని నేరం ఒప్పుకోవడంతో అలివేలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ తరలించడం జరిగిందని సిఐ రాంబాబు తెలిపారు.

# ప్రణాళికలుంటే జనాభా కూడా వరమే!




జనాభా అంశంపై ప్రపంచ దేశాలు రెండుగా విడిపోయాయి. కొన్ని దేశాలు ఇప్పటికీ అధిక జనాభాతో బాధపడుతున్నట్లు భావించి నియంత్రణ చర్యలు పాటిస్తుండగా.. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదల కోసం అనేక ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణ కోసం కఠిన చట్టాలు అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు సడలింపులు ఇస్తున్నాయి. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుని, చక్కని ప్రణాళికలతో జనాభాను వినియోగించుకుంటే అది దేశానికి శాపంగా కాకుండా వరంగా మారే అవకాశాలే ఎక్కువని పలు దేశాలు ఇప్పటికే నిరూపించాయి.అలా చూస్తే అధిక జనసాంద్రత ఉన్నప్పటికీ సింగపూర్ దేశం సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించింది. ప్రస్తుతం ప్రపంచ జనాభా 820 కోట్లకు పైనే. 2080 నాటికి ఇది 1030 కోట్లకు చేరవచ్చని అంచనా. జనాభా పెరుగుదల సమస్యలు దేశాల ఆర్థిక, సామాజిక, పర్యావరణ సందర్భాలపై ఆధారపడి ఉంటాయి. సరైన ప్రణాళిక లేనప్పుడు జనాభా పెరుగుదల ఒత్తిడిని సృష్టిస్తుంది, కానీ సమర్థవంతమైన విధానాలతో ఈ సవాళ్లను అధిగమించ వచ్చు. జనాభాను అంకెల పరంగానే కాకుండా జనసాంద్రత పరంగా పరిశీలిస్తే కూడా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో ఎలా అభివృద్ధిపథంలో నడిచాయో తెలుస్తున్నది. జనాభాలో మొన్నటి వరకు ఫస్ట్ ప్లేస్‌లో ఉండి ఇప్పుడు రెండో స్థానంలో ఉన్న చైనా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడంతో అభివృద్ధిలో ముందంజలో ఉన్నట్లు స్పష్టమవుతున్నది. చైనా జనాభా ప్రస్తుతం 142 కోట్లు. అయితే జనసాంద్రత పరంగా ఈ దేశం ప్రపంచవ్యాప్తంగా 83వ స్థానంలో ఉంది. చదరపు కిలోమీటర్‌కు 153 మంది నివసిస్తున్నారు. అయితే 1980 నుంచి 2015 వరకు చైనా వన్ చైల్డ్ పాలసీని కఠినంగా అమలు చేసింది. దీని ద్వారా సుమారు 40 కోట్ల జనాభాను నియంత్రించగలిగింది. అయితే ఆర్థిక సంస్కరణలు తీసుకు వచ్చిన ఆ దేశం జనాభా వనరులను సమర్థవంతంగా ఉపయోగించింది. ఫలితంగా ఇప్పుడు చైనా రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారింది. వృద్ధ జనాభా ఎక్కువ కావడం, లింగ నిష్పత్తిలో తేడాలు రావడంతో ఆ దేశం వెంటనే అప్రమత్తమైంది. 2015లో టూ చైల్డ్ పాలసీ, 2021లో మూడు పిల్లల విధానాన్ని ప్రవేశపెట్టింది. భారతదేశం 3,287,263 చ.కి.మీ. వైశాల్యంతో ప్రపంచంలో ఏడో స్థానంలో ఉన్నది. కానీ 143 కోట్ల జనాభాతో మొదటి స్థానంలో ఉన్నది. ఇక్కడ జనసాంద్రత (485/చ.కి.మీ.) కూడా ఎక్కువే. అయితే ఉత్తర, భారత దేశాల్లో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను కఠినంగా పాటించాయి. అయితే ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే దేశంలో యువ జనాభా 65శాతం (35 ఏళ్లలోపు) ఉంది. ఈ అంశం సరైన ప్రణాళికతో ఆర్థికవృద్ధికి దోహద పడగలదు. సరైన అర్బన్ ప్లానింగ్ పాలసీ, ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక వినియోగం వంటి వాటిపై ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి. విద్య, ఆరోగ్యం, సాంకేతికతను ఉపయోగించి జనాభాను ఒక శక్తిగా మార్చాలి. ఎక్స్ పోర్ట్‌ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చవచ్చు. సాంకేతికతను ఉపయోగించి, గ్రామీణనగర అసమానతలను తగ్గించవచ్చు.సమర్థవంతమైన ప్రణాళికల ద్వారా, జనాభా సమస్యల సవాళ్ల నుండి అధిగమించవచ్చు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# ఎల్ఐసీలో మళ్లీవాటాల విక్రయం..!

ప్రభుత్వ రంగంలోని దిగ్గజ జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)లోని వాటాలను విక్ర యించాలని మోడీ సర్కార్ యోచిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మరోసారి తన వాటాను విక్రయించడానికి వీలుగా పెట్టుబడుల ఉపసంహరణ శాఖ ప్రణాళికలు రూపొంది స్తోందని సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి. 2022 మే నెలలో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)లో భాగంగా 3.5 శాతం వాటాను కేంద్రం విక్రయించింది. ఐపీఓలో ఒక్కో షేరుకు ధరల శ్రేణిని రూ.902949గా నిర్ణయించి.. వాటాలను విక్రయించడం ద్వారా రూ.21 వేల కోట్లు తన ఖజానాలో వేసుకుంది. కేంద్రానికి ప్రస్తుతం ఎల్ఐసీలో 96.5 శాతం వాటా ఉంది. ఈ దఫా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్)లో భాగంగా తదుపరి వాటా విక్రయానికి మోడీ సర్కార్ గ్రీన్ సిగల్ ఇచ్చిందని సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి. అయితే.. ప్రస్తుతానికి ఈ చర్చలు ఇంకా ప్రారంభ దశలో ఉన్నాయని తెలుస్తోన్నప్పటికీ.. పెట్టుబడులు ఉపసంహరణ ప్రక్రియ త్వరలోనే వేగవంతం అయ్యే అవకాశాలు మెండుగా కనబడుతున్నాయి. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వాటా విక్రయ ప్రక్రియను పెట్టుబడుల ఉపసంహరణ విభాగం పూర్తి చేయనుంది. 2027 మార్చి 16 నాటికి పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను 10 శాతం ఉండాలన్న నిబంధనను చేరుకోవడంలో భాగంగా మరో 6.5 శాతం వాటాను కేంద్రం విక్రయించాల్సి ఉంటుంది. అయితే.. ఎప్పుడు, ఎంతమేర వాటా విక్రయిస్తారనే అనే వివరాలు ఇంకా తెలియరావాల్సి ఉంది. కాగా.. త్వరలో పలు రాష్ట్రాల్లో జరగనున్న ఎన్నికల తర్వాత వాటాల విక్రయం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఎల్ఐసీ మార్కెట్ విలువ రూ.5.85 లక్షల కోట్లుగా ఉంది. గురువారం బీఎస్ఈలో ఎల్ఐసీ షేర్ 2.01 శాతం నష్టపోయి 926.85 వద్ద ముగిసింది. ఈ ఏడాది జూన్‌లో ఎల్ఐసీ వ్యక్తిగత ప్రీమియం ఆదాయం 14.60 శాతం పెరిగి రూ.5,313 కోట్లుగా నమోదయ్యింది. గతేడాది ఇదే నెలలో 12.49 లక్షల పాలసీలను జారీ చేయగా.. 2025 జూన్‌లో కొత్తగా 14.65 లక్షల పాలసీలను విక్రయించింది.

# ముంబైలో టెస్లా తొలి షోరూం

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూం ప్రారంభించనున్నట్లు తెలిసింది. మరో నాలుగు రోజుల్లో అంటే జులై 15న టెస్లా భారత్‌లో తొలి షోరూంను అఫీషియల్‌గా లాంఛ్ చేయనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. ముంబై జియో వరల్డ్‌లో ఈ షోరూం ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే టెస్లా సంస్థ వై మోడల్ కార్లను చైనాలోని షాంఘై నగరంలో గల తమ ఫ్యాక్టరీ నుంచి తీసుకొచ్చినట్లు సమాచారం. డిమాండ్‌ను బట్టి ఆ తర్వాత ఢల్లీలోనూ షోరూం ఏర్పాటు చేయాలనే ప్రణాళికతో టెస్లా ఉందని సదరు నివేదికలు వెల్లడిరచాయి. ఈ షోరూం కోసం ముంబై నడిబొడ్డున బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ అద్దెకు తీసుకున్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ నెలకు రూ.35 లక్షల అద్దె చెల్లించనున్నారని తెలిసింది. అద్దె ఏడాదికి 5 శాతం పెంపు ప్రాతిపదికన ఐదేళ్ల కాలానికి యూనివ్‌కో ప్రాపర్టీస్ నుంచి లీజుకి తీసుకుంది. ఈ ప్రాపర్టీ గ్రౌండ్ ఫ్లోర్ దేశీయంగా ఏర్పాటైన తొలి యాపిల్ స్టోర్‌కు దగ్గరగా ఉంటుంది. రెంటల్ అగ్రిమెంట్ ఫిబ్రవరి 27న రిజిస్టరైంది. రూ.2.11 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్‌గా కూడా టెస్లా జమ చేసినట్లు సమాచారం.




# ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదు

ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. పలు ఐటీ కంపెనీలు కూడా ఏఐను వినియోగిస్తున్నాయి. ఫలితంగా తమ ఉద్యోగాలు కోల్పోతామేమోనన్న ఆందోళన, అభద్రత ఉద్యోగుల్లో తీవ్రంగా పెరిగిపోయింది. చాలా కంపెనీలు తమ ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటించి.. వారి స్థానాల్లో ఏఐతో భర్తీ చేస్తున్నాయి. ఉద్యోగుల్లో ఈ ఆందోళనల వేళ మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకులు బిల్‌గేట్స్ ఐటీ ఉద్యోగులకు ఊరట కలిగించేలా కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే వందేండ్లైనా ప్రోగ్రామర్లను ఏఐ భర్తీ చేయలేదన్నారు. కోడిరగ్ పైనా ఏఐ ప్రభావం ఉండదని ఆయన చెప్పారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కత్రిమ మేధ(ఏఐ) అనేది ప్రోగ్రామింగ్ రంగంలో మనిషికి ప్రత్యామ్నాయం కాలేదని ఆయన చెప్పారు. కేవలం ఒక సహాయకారిగా మాత్రమే పనిచేస్తుందని అన్నారు. ''ప్రోగ్రామింగ్‌లో క్లిష్టమైన సమస్యగా భావించేదాన్ని క్రియేటీవ్‌గా పరిష్కరించాల్సి ఉంటుంది. ప్రోగ్రామింగ్‌లో అది సవాలుతో కూడుకున్న విషయం. మానవ మేధస్సు లేని యంత్రాలు అలా చేయలేవు'' అని బిల్‌గేట్స్ వ్యాఖ్యానించారు. కోడిరగ్ అంటే కేవలం టైపింగ్ చేయడం కాదనీ, చాలా లోతుగా ఆలోచించాల్సి ఉంటుందని బిల్‌గేట్స్ తెలిపారు. ఈ మేరకు భవిష్యత్తులో కోడిరగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్, బయాలజీ రంగాలకు ఆటోమేషన్ ముప్పు తక్కువేనని ఆయన అంచనా వేశారు.




# హైదరాబాద్‌లో సరికొత్త స్ఫూర్తిని రగిలించిన ఏస్ ప్రో




చిన్న వ్యాపారులకు బలం, భద్రత, పురోగతిలో సాధికారత కల్పించడమే లక్ష్యంగా ఏస్ ప్రో హైదరాబాద్‌లో అడుగు పెట్టింది. ఈ కార్యక్రమంలో లైవ్ టెస్ట్ డ్రైవ్‌లు, ఫైనాన్సింగ్ విధానం, కమర్షియల్ వాహనాలకు ఇది సరికొత్త ఆరంభం అని చెప్పొచ్చు. హైదరాబాద్‌లో ఏస్ ప్రో ను ప్రారంభించడం టాటా మోటార్స్‌కు గర్వకారణమని కంపెనీ ప్రతినిధులు చెప్పారు. సమగ్ర అభివృద్ధి స్ఫూర్తితో టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ టీవీ9 నెట్‌వర్క్ హైదరాబాద్‌లో ఏస్ ప్రో అబ్ మేరీ బారీ క్యాంపెయిన్‌ను ప్రారంభించాయి. ఈవీ, పెట్రోల్, బైఫ్యూయల్ వేరియంట్‌లతో ఏస్ ప్రో ఔత్సాహికులకు నమ్మకమైన, లాభదాయకమైన మొబిలిటీని అందిస్తుంది. పుణే, బెంగళూరు, చెన్నై ప్రాంతాల్లో ప్రభావవంతమైన లాంచ్‌ల తర్వాత, హైదరాబాద్ ఎడిషన్ కొత్త ఏస్ ప్రో ను ప్రారంభించింది. టెస్ట్ డ్రైవ్‌లు, ఫైనాన్స్ డెస్క్, టాటా లీడర్‌షిప్, బ్యాంకింగ్ భాగస్వాములతో ఈ ప్రో కొనసాగింది. దేశాభివృద్ధిలో భాగస్వాములు అయ్యే వారిని ప్రోత్సహించడమే తమ ఉద్దేశ్యమని టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ వైస్ ప్రెసిడెంట్ ద బిజినెస్ హెడ్ పినాకి హల్దర్ అన్నారు. ఏస్ ప్రోను అత్యంత సురక్షితమైన, అత్యంత అనువైన ఉత్పత్తిగా అభివర్ణించారు. హైదరాబాద్‌లో ఏస్ ప్రో ను ప్రారంభించడం టాటా మోటార్స్‌కు గర్వకారణమని చెప్పారు. అదే సమయంలో ఇండస్ఇండ్ బ్యాంక్ తెలుగు రాష్ట్రాల హెడ్ పవన్ జుపూడి ఫైనాన్సింగ్‌కు సంబంధించిన విషయాలను వివరించారు. బెస్ట్ ఫైనాన్సింగ్ ప్యాకేజీలో భాగంగా సరికొత్త స్కీమ్‌స్‌ను అందిస్తున్నామని తెలిపారు. ఏస్ ప్రో ఒక వాహనం కాదు.. స్మాల్ కమర్షియల్ వెహికిల్ రంగంలో ఒక విప్లవం అని కంపెనీ చెబుతోంది.

# ఇకపై ఇంటింటికీ 'గ్రీన్ డెలివరీ'..

**భారత్ మరో ముందడుగు**

కాలుష్య రహిత రవాణా దిశగా భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడిన రెండు సంస్థలు ప్రముఖ క్లీన్ మొబిలిటీ బ్రాండ్ మోంట్రా ఎలక్ట్రిక్ గ్రీన్ డ్రైవ్ మొబిలిటీ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం ద్వారా, ఇకపై మీ ఇంటికి చేరే వస్తువులు, సరుకులు పర్యావరణానికి హాని చేయని ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా వస్తాయి. సున్నా ఉద్గారాలతో కూడిన లాజిస్టిక్స్ వ్యవస్థను నిర్మించాలనే లక్ష్యంతో ఈ రెండు సంస్థలు చేతులు కలిపాయి. రాబోయే కాలంలో డెలివరీ సేవలను మరింత పర్యావరణ హితంగా మార్చడమే ఈ భాగస్వామ్యం ప్రధాన ఉద్దేశ్యం. సున్నా ఉద్గారాలు వెలువరించే, కర్బన రహిత మొబిలిటీ సొల్యూషన్స్‌ను అందించడం ద్వారా మొదటి మైలు, మధ్య మైలు, చివరి మైలు డెలివరీలలో స్వచ్ఛమైన రవాణా విధానాలు విస్తరిస్తాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా, మోంట్రా ఎలక్ట్రిక్ వచ్చే మూడు నెలల్లో 50 జుపIAూR ఎలక్ట్రిక్ స్మాల్ కమర్షియల్ వాహనాలను (ఈఎస్‌సీవీ) వినియోగంలోకి తెస్తుంది. దీనిపై ఇరు కంపెనీలు ఒప్పందాలు చేసుకున్నాయి. మోంట్రా ఎలక్ట్రిక్ జుపIAూR, ఈ విభాగంలోనే అత్యుత్తమ సామర్థ్యాలు కలిగి ఉంది. అత్యాధునిక సాఫ్ట్‌వేర్ ఆధారిత వాహనంగా, టెలీమ్యాటిక్స్ సొల్యూషన్స్‌తో పని చేస్తుంది. ఎక్కువ లోడ్ మోయగల సామర్థ్యం, స్మార్ట్ టెక్ ఫీచర్లు, శక్తి ఆదా చేసే ప్రత్యేకత దీని సొంతం. భారత్‌లో కర్బన రహిత, సున్నా ఉద్గారాల లాజిస్టిక్స్ సాకారం చేయాలన్న గ్రీన్ డ్రైవ్ లక్ష్యానికి ఇది పూర్తిగా సరిపోతుంది. తొలి 50 వాహనాలను దశలవారీగా ప్రవేశపెడతారు. దీని ద్వారా గ్రీన్ డ్రైవ్ టెక్ ఆధారిత ఫ్లీట్ నిర్వహణ వ్యవస్థ మరింత పటిష్టమవుతుంది. ఇది రియల్‌టైమ్ ట్రాకింగ్, స్మార్ట్ రూట్ ప్లానింగ్, ఏఐఆధారిత పనితీరు విశ్లేషణలకు వీలు కల్పిస్తుంది. ''గ్రీన్ డ్రైవ్ మొబిలిటీతో చేతులు కలవడం చాలా సంతోషం. ఈ భాగస్వామ్యం భారత లాజిస్టిక్స్ వ్యవస్థలో స్వచ్ఛమైన రవాణా వాడకాన్ని వేగవంతం చేస్తుంది. జుపIAూR అత్యాధునిక ఎలక్ట్రిక్ శక్తితో పని చేస్తుంది. ఆకట్టుకునే రేంజ్ అందిస్తుంది. వివిధ విభాగాల వ్యాప్తంగా ఆధునిక రవాణా అవసరాలకు పూర్తిగా సరిపోతుంది. కాలుష్య రహిత భవిష్యత్తు సాధించాలన్న మా ఉమ్మడి లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా గ్రీన్ డ్రైవ్‌తో కలిసి పని చేయడం సంతోషం'' అని వీతీ. సజు నాయర్ తెలిపారు. భారత్ పర్యావరణహిత మొబిలిటీకి మారుతున్న క్రమంలో, ఎప్పటికప్పుడు మారిపోయే వ్యాపార సంస్థల అవసరాలకు అనుగుణంగా అధునాతనమైన, పర్యావరణహితమైన, సమర్థవంతమైన మొబిలిటీ సొల్యూషన్స్‌ను అందించడం ద్వారా కమర్షియల్ ఈవీ వ్యవస్థను పునర్నిర్వచించేందుకు మోంట్రా ఎలక్ట్రిక్, గ్రీన్ డ్రైవ్ మొబిలిటీ భాగస్వామ్యం దోహదపడుతుంది. ఇది పరిశుభ్రమైన వాతావరణం, సమర్థవంతమైన డెలివరీ సేవలతో ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం కల్పిస్తుంది.







# చైనాలోకి 'డెక్కన్' రైస్ ప్రవేశం

డెక్కన్ బ్రాండ్ పేరుతో రైస్ ఎగుమతుల్లో ఉన్న డెక్కన్ గ్రెయింజ్ ఇండియా తాజాగా చైనాలోకి అడుగుపెట్టినట్టు ప్రకటించింది. ఇప్పటికే స్వీడన్, బ్రిటన్, జర్మనీ, ఐర్లాండ్, లండన్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, ఈయూ, టర్కీలో 30 రకాల భారతీయ రైస్‌ను పరిచయం చేసినట్లు పేర్కొంది. ఈ స్థాయిలో విదేశీ గడ్డపై విస్తరించిన ఏకైక దక్షిణ భారత బ్రాండ్‌గా స్థానం సంపాదించామని డెక్కన్ గ్రెయింజ్ ఇండియా డైరెక్టర్ కిరణ్ కుమార్ పోలా తెలిపారు. బియ్యం ఉత్పత్తిలో భారత్ తర్వాత ప్రపంచంలో రెండవ స్థానంలో నిలిచిన చైనాలో కంపెనీ ప్రవేశించడవం కీలక మైలురాయిగా అభివర్ణించారు. యూఎస్ మార్కెట్లో నాన్ బాస్మతి రైస్ విభాగంలో డెక్కన్ ఫుడ్స్ నంబర్ వన్ స్థానం కైవసం చేసుకున్నట్టు చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు వివిధ రాష్ట్రాల్లోని వేలాది మంది రైతుల నుంచి నాణ్యమైన బియ్యం కొనుగోలు చేసి వివిధ దేశాలకు ఎగుమతి చేస్తున్నట్టు వివరించారు. దశాబ్దంన్నర ప్రయాణంలో కంపెనీ 7 కోట్లకుపైగా బ్యాగ్‌స్‌ను విదేశాల్లో విక్రయించామన్నారు. 2026 ప్రారంభంలో డెక్కన్ గ్రెయింజ్ భారత్‌లోనూ విక్రయాలను ప్రారంభించనుందని కిరణ్ కుమార్ తెలిపారు.

# చందమామను గ్రహశకలం ఢీకొట్టిన వేళ

చిన్నతనంలో చేసే అతి అల్లరికి అమ్మ ఎప్పుడో ఒకసారి గట్టిగానే కొట్టి ఉంటుంది. అలాగే చల్లని వెన్నెలను మనకు అందించే చందమామ కూడా ఒకప్పుడు భారీ దెబ్బతిన్నాడు. అంతరిక్షంనుంచి విరుచుకుపడిన ఒక ఖగోళ వస్తువు సృష్టించిన పెను ఉత్పాతమది. సౌర కుటుంబ చరిత్రలోనే కనీవినీ ఎరుగని భారీ తాడనంగా నమోదైంది. గ్రహశకలం లేదంటే తోకచుక్క అనూహ్యంగా దిశ మార్చుకుని వచ్చి చంద్రుడి ఉపరితలంపై అత్యంత వినాశనం సృష్టించింది. జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి నగరాలపై అమెరికా అణుబాంబులతో విరుచుకుపడి మారణహోమానికి పాల్పడింది. అమెరికా ప్రయోగించిన అణుబాంబుల కంటే ఏకంగా లక్ష కోట్ల అణుబాంబులకు సమానమైన శక్తితో ఆ గ్రహశకలం/తోకచుక్క చంద్రమామను ఢీకొట్టింది. దీంతో మనం లెక్కించడానికి, ఊహించడానికి కూడా సాధ్యంకానంతటి స్థాయిలో భారీ పేలుడు సంభవించింది. ఈ ధాటికి చంద్రుని ఉపరితలంపై 2,500 కిలోమీటర్ల విస్తీర్ణంలో భారీ గొయ్యి ఏర్పడింది. అంటే టెక్సాస్ రాష్ట్రంలోని వాకో సిటీ నుంచి వాషింగ్టన్ డీసీ నగరానికి ఉన్నంత దూరం స్థాయిలో ఈ గొయ్యి ఏర్పడింది. దీని లోతు ఏకంగా 13 కిలోమీటర్లు. ఇంతటి పెనువినాశనం ఇప్పుడు జరగలేదు. 380 కోట్ల సంవత్సరాల క్రితం ఈ అరుదైన ఖగోళ ఘటన జరిగింది.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
శనివారం-12- జూలై 2025


# మెరిసే చర్మం మీ సొంతం కావాలంటే



వేసవి, చలికాలం వచ్చిందంటే చాలు స్కిన్ డిఫరెంట్ గా అవుతుంటుంది. పగుళ్లు కూడా ఏర్పడతాయి. కొందరిలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. అటువంటి చర్మంపై మీరు ఎంత మాయిశ్చరైజర్‌ను అప్లై చేసినా ఫలితం మాత్రం శూన్యమే ఉంటుంది. మీరు శతకోటి ప్రయత్నాలు చేసినా సరే సమస్య పెరుగుతుంది కానీ తగ్గదు. ఇక ఖరీదైన క్రీములు వాడినా డబ్బులు వృదా అవుతుంటాయి. అటువంటి పరిస్థితిలో చర్మాన్ని రక్షించుకోవడం ఎలా ఎలా అటూ వివిధ రకాల ఆలోచిస్తుంటారు కానీ పచ్చి పాల గురించి ఆలోచించారా? ఎక్కువ టెన్షన్ తీసుకోకుండా జస్ట్ పాలతో కొన్ని సింపుల్ టిప్స్ యూజ్ చేయండి. దీనికోసం పాలలో ముంచిన మెత్తని కాటన్ ప్యాడ్ తీసుకోవాలి. పచ్చి పాలను క్లెన్సర్‌గా మార్చుకోవడానికి దానికి కొంచెం కాఫీ పౌడర్, సముద్రపు ఉప్పును కలపండి. ఈ పేస్ట్‌ను రెండు చేతులకు రాసుకొని మొహం మీద వృత్తాకారంలో కాసేపు స్మూత్‌గా మర్దన చేస్తే సరిపోతుంది. ఎక్కువ ఒత్తిడి పెట్టకుండా, తేలికగా రబ్ చేసుకోండి. కాసేపటి తర్వాత గోరు వెచ్చని నీటితో మొహాన్ని శుభ్ర పరుచుకోవాలి. ఇలా చేయడం వల్ల మంచి ఫలితం మీకే అర్థం అవుతుంది. గ్లిజరిన్, నిమ్మకాయ మిశ్రమాన్ని తయారు చేసి ఒక సీసాలో భద్రపరుచుకోండి. దీన్ని రోజు రాత్రి పడుకునే ముందు ముఖానికి, శరీరానికి పట్టించి ఉదయం గోరువెచ్చని నీటితో కడిగేసుకోవడం వల్ల కూడా ఫలితం ఉంటుంది. మీ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కొబ్బరి నూనె చాలా పని చేస్తుంది. వాస్తవానికి, కొబ్బరి నూనె( ఆరోగ్యకరమైన కొవ్వు, తేమ లక్షణాలతో మిళితం అయి ఉంటుంది. అంతేకాదు ఇది యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ కూడా ఈ కొబ్బరి నూనె. ఇది చర్మాన్ని లోపలి నుంచి ఆరోగ్యంగా ఉంచడంలో తోడ్పడుతురీ.. పొడి చర్మం సమస్యను తగ్గించడంలో సహాయం చేస్తుంది.

# విటమిన్లు పుష్కలంగా ఉండే ఈ కూరగాయ తొక్కను తప్పక తినండి

తొక్కే కదా అని చెత్తలో పడేస్తున్నారా? దీని ప్రయోజనాలు తెలిస్తే పొట్టలో వేస్తారు. ఇంతకీ ఏంటి అది అనుకుంటున్నారా? ఆలు అదేనండి బంగాళదుంప. దీన్ని దేశంలో ప్రతి ఒక్కరు తింటారు కానీ తొక్కను మాత్రం పడేస్తారు. ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్న ఈ బెరడు ఎన్నో వ్యాధులను దూరం చేస్తుందట. ఇంతకీ ఆలు తొక్క చేసే ఆ హెల్ప్ ఏంటో తెలుసుకోండి. బంగాళదుంప తొక్కలు చాలా మేలు చేస్తాయి అంటున్నారు నిపుణులు. వీటిలో ఉండే ఫైటోకెమికల్స్ యాంటీఆక్సిడెంట్ క్లోరోజానిక్ యాసిడ్ వల్ల క్యాన్సర్ కు దూరంగా ఉండవచ్చట. అదనంగా రోగనిరోధక వ్యవస్థ, రక్త కొలెస్ట్రాల్, గుండెపోటు, చర్మం, జీర్ణవ్యవస్థ, కణితులు, కణితులు, మలబద్ధకం, అధిక రక్తపోటు, మధుమేహం, రక్తహీనత, ఎముకలు , అందమైన జుట్టు వంటి వాటికి ఎన్నో విధాలుగా ఉపయోగపడతాయి. మనం ఇప్పుడు తెలుసుకున్న అన్నీ వ్యాధులకు ఈ బంగాలదుంప తొక్కలు సమానంగా పని చేస్తాయి అంటున్నారు నిపుణులు. ఇందులో విటమిన్ సి, విటమిన్ బి, పొటాషియం, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు, ఆక్సలేట్లు, ఫైబర్, ప్రొటీన్లు, మినరల్స్,



విటమిన్ 6 విటమిన్ డి మొదలగు అన్నీ పోషకాలు లభిస్తాయి. అందుకే ఆలు తొక్కను తొక్కేయకుండా తినేయండి. ఇక వేయించిన బంగాళాదుంప తొక్కలు అయితే రుచిగా ఉంటాయి ఆరోగ్యం కూడా. తొక్క తీయకుండా కూర వండేటప్పుడు తొక్కను కూడా వండేయాలి. ఇక అతి సర్వత్రా వర్జయేత్ అనే విషయం తెలిసిందే కదా. సో లిమిట్ మస్ట్. ఎవరైనా దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతుంటే, ఖచ్చితంగా వైద్యుల సలహా తీసుకొని వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలి. ఎందుకంటే వయస్సు, వ్యాధి తీవ్రతలను బట్టి మీ వైద్యుడు మీకు సలహాలు ఇస్తారు అని గుర్తుపెట్టుకోండి.



# ఎప్పుడూ అలసటగా ఉంటున్నారా?

ఫుల్ గా తిన్నా, ప్రోటీన్ ఫుడ్ తీసుకున్నా ఎప్పుడు నీరసంగా నిద్ర మొహాల మాదిరి కనిపిస్తుంటారు కొందరు. మరి దీని వెనుక పెద్ద పెద్ద వ్యాధులు ఉన్నాయి అనుకోకండి. నిత్యం మీరు చేసే అలవాట్లు వల్ల ఇవి డిపెండ్ అవుతాయి అంటారు నిపుణులు. చూడటానికి సింపుల్ గా అనిపించవచ్చు. కానీ సమస్య మాత్రం వేరే లెవల్ లో ఉంటుంది. ఈ అలవాట్లను మార్చుకుంటే మీరు ఫుల్ యాక్టివ్ మోడ్ లో ఉంటారు. మరి ఏం మార్చుకోవాలో కూడా తెలుసుకోండి. డీహైడ్రేషన్ అవును.. మీరు విన్నది నిజమే వినడానికి సింపుల్ గా ఉన్నా డీహైడ్రేషన్ సమస్య ఉంటే అలసటగా ఉంటారట. అంటే సమయానికి నీళ్లుతాగకపోతే.. శరీరంలో తగిన స్థాయిలో నీళ్లు లేకపోతే.. నిస్పత్తువగా నీరసంగా అనిపిస్తుందట. దాహంగా ఉన్నప్పుడే తీసుకుందాంలే అనుకుంటే అంతే సంగతలు. ఎప్పటికి అప్పుడు తాగాల్సిందే. అయితే డీహైడ్రేషన్ అప్పటికే మొదలై, మనం డల్ గా అవడం మొదలైన తర్వాత దాహంగా అనిపిస్తుంది అంటున్నారు యూనివర్సిటీ ఆఫ్ కనెక్టికట్ పరిశోధకులు చెప్తున్నారు. ఇక ఈ సమస్య మహిళల్లో ఎక్కువగా ఉంటుందట. మరొక మెయిన్ కారణం చెప్పితే నోరు తెరుస్తారు. కానీ మీ ఈ నోరు తెరవడమే కారణం. అవును రాత్రి పడుకున్నప్పుడు నోరు తెరిచి నిద్రపోవడం కూడా సమస్యనే.. కొందరు రాత్రిపూట నోరు తెరుచుకుని నిద్ర పోతారు. ఇది శరీరం డీహైడ్రేషన్‌కి దారి తీస్తుంది అంటున్నారు వైద్య నిపుణులు. అంతేకాదు ఇది మీలో శ్వాస సంబంధిత సమస్యలకు కూడా సంకేతం. ఈ అలవాటు మీకు ఉంటే విశ్రాంతి లేకుండా చేసి.. అలసటను పెంచుతుంది. దీని నివారణ కోసం శ్వాసకు సంబంధించిన ఎక్సర్ సైజులు చేస్తుండాలి. మన శరీరంలో ఐరన్ లోపం ఉంటే.. శరీరం నిస్సత్తువగా ఉంటుందట. మనిషి దిట్టంగా కనిపిస్తూ ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకున్నా కూడా అలసటగా అనిపిస్తుంటే ఐరన్ లోపం ఉన్నట్టేనట. తగిన ఆహారం తీసుకుంటే.. ఐరన్ లోపం పూరించవచ్చు.

# అన్నీ మర్చిపోతున్నారా?

అబ్బ మొన్ననే చదివాను ఈ ఆన్సర్. సరిగ్గా సమయానికి గుర్తు రావడం లేదు. స్టార్టింగ్ ఒక లైన్ గుర్తు వస్తే చాలు ఆన్సర్ మొత్తం రాసేస్తాను అని విద్యార్థులు. షట్ ఏదో పేరుతో ఫోల్డర్ క్రియేట్ చేశాను. పలానా ఫోల్డర్ లో ఏదో సేవ్ చేశాను గుర్తు రావడం లేదు అని ఆఫీసుల్లో.. ఒరెయ్ డబ్బులు పెట్టాను ఇక్కడ మీరు ఏం అయినా చూశారా? పోపు డబ్బాలోనే డబ్బులు ఎక్కడికి పోతాయి. ఇందులోనే కదా పెట్టాను అంటూ అమ్మ అబ్బో ఇలా చాలా మర్చిపోతుంటారు ప్రతి ఒక్కరు. మరి మీకు కూడా ఇలాంటి మతిమరుపు వస్తుందా? బ్రెయిన్ షార్ప్ గా ఉండాలి అంటే ఏం చేయాలి అనుకుంటున్నారా? అయితే ఓ లుక్ వేయండి.. పచ్చని ఆకుకూరలు తినడం వల్ల మీ బ్రెయిన్ షార్ప్ అవుతుంది. క్యాబేజీ, పాలకూర, కాలీఫ్లవర్ వంటి ఆకుకూరలు మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కాఫీ కూడా ఈ విషయంలో చాలా హెల్ప్ చేస్తుందట. ఇందులో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మెదడు జ్ఞాపక శక్తిని పెంచడంలో సహాయం చేస్తాయి. పాల ఉత్పత్తులు తినడం వల్ల కూడా బ్రెయిన్ చురుగ్గా పని చేస్తుందట. అందుకే ఆహారంలో పాలు, పాల ఉత్పత్తులను చేర్చుకోవాలి. రెగ్యూలర్ డైట్ లో చియా సీడ్స్‌ను చేర్చుకోవడం కూడా చాలా మంచిది. మెదడు ఆరోగ్యాన్ని పెంచే పోషకాలు ఇందులో ఉంటాయి. డార్క్ చాక్లెట్స్ కూడా ఈ విషయంలో చాలా బెటర్ గా పనిచేస్తాయట. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలోనూ, మెదడు పని తీరును వేగవంతం చేయడంలోనూ సహాయం చేస్తాయి. మరో బెస్ట్ ఫుడ్ గురించి చెప్పాలంటే బ్రోకలీ. ఇది కూడా మెదడు ఆహారాన్ని పెంచుతుంది. రోజు దానిమ్మ పండు తినడం వల్ల రక్తం మెరుగు పడుతుంది.






# వీటిని తీసుకుంటే ఆరోగ్యాన్ని పాడుచేసుకున్నట్టే..


తినే ఆహారమే ఆరోగ్యాన్ని డిసైడ్ చేస్తుంటుంది. మంచి ఆహారం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. లేదంటే అనారోగ్య పాలు అవడం తప్పదు. ఇక మీరు తినే ఆహారం సమయానికి తినడం కూడా ముఖ్యమే. అంతేకాదు కొన్ని సమయాల్లో కొన్ని ఫ్రూట్స్, ఫుడ్‌ను తీసుకోకపోవడమే బెటర్. లేదంటే మరింత సమస్యలు వస్తాయి. ఇక ఉదయమే ఏదైనా తినాలి అనిపిస్తుంటుంది. కానీ ఈ సమయంలో తినడానికి ఎలాంటి ఆహారం లేకపోతే కొందరు ఏకంగా ఫ్రూట్స్ తింటారు. మరి ఇందులో కొన్ని ఫ్రూట్స్ తినకూడదు అంటున్నారు నిపుణులు. ఇంతకీ అవేంటంటే.. నారింజ, ద్రాక్ష, నిమ్మకాయ వంటి సిట్రస్ పండ్లలో ఆమ్లత ఉంటుంది. కాబట్టి వీటిని ఉదయం ఖాళీ కడుపున తినకూడదు అంటున్నారు నిపుణులు. స్పైసీ ఫుడ్స్ జోలికి కూడా పోకూడదట. ఇవి కడుపు లైనింగ్ ను దెబ్బతీస్తాయి. దీని వల్ల అజీర్ణ సమస్య వస్తుంటుంది. కాబట్టి నో స్పైసీ ఫుడ్స్ ఉదయం అని ఫిక్స్ అవండి. కార్బోనేటెడ్ పానీయాలలో సోడా, చక్కెర శాతం ఎక్కువ ఉంటుంది. వీటిని ఖాళీ కడుపుతో తీసుకుంటే కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయట. కాఫీ లేదంటే బ్లాక్ కాఫీలు ఉదయం తీసుకుంటే కడుపులో యాసిడ్ ను ఉత్పత్తి చేస్తాయి. దీని వల్ల గుండెలో మంట, అజీర్ణ సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి వీటిని కూడా ఖాళీ కడుపుతో తీసుకోకూడదు. ఇక టమాటాలు తినడం చాలా మందికి ఇష్టం. ఉదయం తొందరగా రెండు టమాటాలను కర్రీ చేస్తే ఐదు నిమిషాల్లో అయిపోతుంది అని వండుకొని తింటారు. కానీ ఇవి కూడా సిట్రస్ పండ్ల మాదిరి ఆమ్లంను కలిగి ఉంటాయి. వీటిని తినడం వల్ల కూడా గుండెల్లో మంట, అజీర్తి సమస్యలు వస్తుంటాయి అంటున్నారు నిపుణులు. సో ఉదయం ఈ ఆహారాలకు దూరంగా ఉండండి.

# ఈ సమస్యలు ఉన్నా కాఫీ తాగుతున్నారా?



ప్రపంచంలో టీ, కాఫీ లవర్స్ ఎక్కువగానే ఉంటారు. చాలా మందికి టీ, కాఫీలు తీసుకోకపోతే డే గడవదు. కొంతమందికి కాఫీ అంటే మరీ ఇష్టం. కొందరు ఏకంగా ఉదయమే బెడ్ కాఫీ తాగుతుంటారు. అయితే కాఫీ లిమిట్‌గా తాగితున్నారా లేదా ?ఇష్ట కదా అని ఎక్కువ తీసుకుంటే మీ సంగతి అంతే అంటున్నారు నిపుణులు. కొన్ని వ్యాధులు ఉన్నవారు కాఫీని అస్సలు తాగకూడదట. మీకు మైగ్రేన్ ఉందా. అయితే కాఫీ జోలికి వెళ్లకండి. ఎందుకంటే ఇందులో కెఫిన్ శాతం ఎక్కువగా ఉంటుంది. కెఫెన్ ఎక్కువగా ఉండటం వల్ల మెదడు నరాలపై ప్రభావం చూపిస్తుంది. అలాగే రక్త ప్రసరణ కూడా మందగిస్తుంది అంటున్నారు నిపుణులు. అధిక మొత్తంలో కెఫిన్ శరీరంలోకి చేరితే.. మైగ్రేన్ మరింత ఎక్కువ అవుతుందట. మైగ్రేన్ మాత్రమే కాదు మీకు హైబీపీ ఉంటే కూడా కాఫీ తాగకండి. కాఫీ తాగడం వల్ల రక్తపోటు స్థాయి మరింత పెరిగి అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ తాగడం వల్ల ఒత్తిడి పెరుగుతుందట ఇలా జరిగితే.. బీపీలో హెచ్చుతగ్గులు ఉండొచ్చు. డయాబెటిక్ పేషెంట్లు కాఫీ తాగడం మానేయడమే ఉత్తమం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కాఫీ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు అధిక రక్తపోటు వచ్చే అవకాశం ఉందట. రక్తంలో చక్కెర స్థాయి అసమత్యుల్యంగా ఉన్నవారు కూడా కాఫీ కి దూరంగా ఉండాల్సిందే. గర్భధారణ సమయంలో కూడా కాఫీ తాగడం మంచిది కాదు అంటున్నారు నిపుణులు. కాఫీలో ఉండే కెఫిన్ శాతం మీ శరీరంలోని రక్త ప్రసరణను ప్రభావితం చేసి.. కడుపులో పెరుగుతున్న పిండానికి రక్త సరఫరాలో అసమతుల్యతను ఏర్పడేలా చేస్తుందట. ఒత్తిడి ఉన్నవారు కూడా కాఫీ గురించి మర్చిపోవాలి. కాఫీని తాగడం అధికంగా తాగితే శరీరంలో కార్టిసోల్ హార్మోన్‌పై ప్రభావం పడుతుంది. తద్వారా ఒత్తిడి మరింత ఎక్కువ అవుతుందట.

# ఆలుగడ్డ ప్రయోజనాలు



ఏదైనా చిన్న ఫంక్షన్ అయినా పెద్ద ఫంక్షన్ అయినా కూరగాయల భోజనాల్లో ఆలు కర్రీ కచ్చితంగా ఉంటుంది. ఈ బంగాళదుంపకు ఫ్యాన్స్ ఎక్కువే ఉంటారు. బంగాళ దుంపలతో ఎలాంటి వంటలు అయినా వండవచ్చు. కూరలు, ఫ్రైలు ఏది వండినా సరే చాలా రుచిగా ఉంటాయి. ప్రపంచ వ్యాప్తంగా అందరూ ఎక్కువగా ఉపయోగించే వాటిల్లో బంగాళ దుంప ముందు వరుసలో ఉంటుంది. ఏ కాలంలో అయినా అతిగా ఇష్టపడి తినే వంటకం కూడా ఆలునే. మరి దీన్ని తినడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఓ సారి చూసేద్దాం. బంగాళ దుంపల్లో అనేక రకాలైన పోషకాలు ఉన్నాయి అంటున్నారు నిపుణులు. పొటాషియం, విటమిన్ సి, డైటరీ, ఫైబర్‌లు పుష్కలంగా ఉంటాయట. ఆలూ తినడం వల్ల గుండె జబ్బులు, సడన్ డెత్ లు వచ్చే ఛాన్సులు చాలా తక్కువగా ఉంటుందని తేలిందట. ఈ దుంపలో అధిక మొత్తంలో ఫైబర్ కంటెంట్ అనేది ఉంటుంది కాబట్టి శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేస్తుంది. అంటే చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తే గుండె సమస్యలకు చెక్ పెట్టవచ్చు అన్నమాట. గుండె సంబంధిత సమస్యలతో బాధ పడేవారు రెగ్యులర్‌గా ఆలు గడ్డ తినడం వల్ల హార్ట్ సమస్యలు కొంత వరకు తక్కువ అవుతాయట. ఈ దుంపలో ఫైబర్ మాత్రమే కాదు కార్బోహైడ్రేట్లు, విటమిన్లు కూడా లభిస్తాయి. అవి శరీరానికి తక్షణ శక్తి ని అందిస్తాయి. ఆలు గడ్డలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ ను చక్కగా పని చేసేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలు దూరం అవుతాయి. బంగాళ దుంపలు తినడం వల్ల చర్మం సమస్యలు కూడా రావు అంటున్నారు నిపుణులు. చర్మ సంరక్షణలోనూ బంగాళ దుంప మంచి పాత్ర పోషిస్తుందట.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# హైకోర్టులో సిద్ధరామయ్యకు ఊరట

- కాంగ్రెస్ నేతలపై బీజేపీ పరువునష్టం దావా
- 'అవినీతి రేటు కార్డు' ప్రకటనపై బీజేపీ దావా
- కేసును తాత్కాలికంగా నిలిపివేసిన హైకోర్టు

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు హైకోర్టులో భారీ ఉరట లభించింది. ఆయనపై బీజేపీ దాఖలు చేసిన పరువునష్టం కేసును హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. 2023 ఎన్నికల సమయంలో... 'అవినీతి రేటు కార్డు' ప్రకటనపై బీజేపీ పరువు నష్టం కేసు దాఖలు చేసింది. ఇందులో సిద్ధరామయ్య, రాహుల్ గాంధీ, డీకే శివకుమార్ పేర్లను చేర్చింది. బీజేపీ లంచం తీసుకున్నట్టు 2023 ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది. కర్ణాటకలోని బీజేపీ ప్రభుత్వంలో పదవులు, కాంట్రాక్టులకు లంచాల రేట్లను నిర్ణయించిందని ఆరోపించింది. ఈ ప్రకటన ద్వారా తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీశారంటూ బీజేపీ పరువునష్టం దావా వేసింది. ఈ కేసును ధర్మాసనం తాత్కాలికంగా నిలిపివేయడంతో కాంగ్రెస్ నేతలకు భారీ ఊరట లభించింది.

# మహిళా అధికారులను 'సర్' అని సంబోధించాలన్న ఆదేశాలను రద్దు చేసిన బంగ్లాదేశ్ ప్రభుత్వం

- ఆ ఆదేశాలను రద్దు చేసిన బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం
- ఎలా పిలవాలన్న దానిపై ప్రత్యేక కమిటీని నియమించిన వైనం
- నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

బంగ్లాదేశ్ పదవీచ్యుత ప్రధాని షేక్ హసీనా సహా ప్రభుత్వంలోని మహిళా ఉద్యోగులను 'సర్' అని సంబోధించాలన్న ఆదేశాలను మధ్యంతర ప్రభుత్వం రద్దుచేసింది. నిన్న జరిగిన అడ్వైజరీ కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అధికారులు తనను 'సర్' అని సంబోధించాలని హసీనా ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఆ తర్వాత మహిళా అధికారులను కూడా అలాగే సంబోధించాలంటూ ఆదేశించారు. హసీనా 16 ఏళ్ల పాలనలో ఇలాగే పిలిపించుకున్నారు. ఇప్పటికీ అక్కడ మహిళా అధికారులను 'సర్' అనే సంబోధిస్తున్నారు. ఇలా పిలవడం సామాజికంగా, సంస్థాగతంగా అనుచితమైనదని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఆ ఆదేశాలను వెనక్కి తీసుకుంటున్నట్టు చీఫ్ అడ్వైజర్ కార్యాలయం ప్రకటించింది. అంతేకాదు, భవిష్యత్తులో అధికారులను ఎలా సంబోధించాలన్న దానిపై రివ్యూ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపింది. ఎనర్జీ, రోడ్లు, రైల్వేలు, పర్యావరణం, నీటి వనరులపై సలహాలు ఇచ్చే సైదా రిజ్వానా హసన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ కమిటీ నెల రోజుల్లో నివేదికను అందించాలని ఆదేశించింది. కాగా, సలహా మండలి సమావేశంలో 'సర్' అని పిలవాలనే నియమాన్ని రద్దు చేయడంతోపాటు ఇతర సంక్లిష్టమైన ప్రొటోకాల్ నియమాలను కూడా సమీక్షించాల్సిన అవసరాన్ని చర్చించారు. కొత్తగా ఏర్పడిన కమిటీ వాటిని కూడా పరిశీలించి తగిన మార్పులను సూచిస్తుంది.



# రాజ్యాంగం నుంచి సెక్యులర్, సోషలిజం పదాలను తొలగిస్తున్న బీజేపీ

**భువనేశ్వర్:** బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం నుంచి లౌకిక, సామ్యవాద పదాలను తొలగిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే అన్నారు. ఒడిశాలో జరిగిన సంవిదాన్ బచావో సమావేశ్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. దళితులు, గిరిజనులు, ఈ దేశ యువత తమ హక్కుల కోసం బీజేపీ పాలనలో పోరాడాల్సి ఉంటుందన్నారు. ఒడిశాలోని దళితులు, ప్రభుత్వ ఆఫీసర్లపై బీజేపీ మద్దతుదారులు అటాక్ చేస్తున్నారని ఖర్గే ఆరోపించారు. పేదలు, దళితులు, గిరిజనులు తమ హక్కుల కోసం పోరాటం చేయడం నేర్చుకోకుంటే వాళ్లను బీజేపీ తుడిచి వేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వంహక్కుల కోసం పోరాటం చేయడం నేర్చుకోకుంటే వాళ్లను బీజేపీ తుడిచి వేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం 160 పీఎస్‌యూలను ఏర్పాటు చేస్తే, బీజేపీ వాటిల్లో 23ను ప్రైవేటు పరం చేసిందన్నారు.





# 9 ఉగ్ర స్థావరాలను కచ్చితత్వంతో ధ్వంసం చేశాం

- ఆపరేషన్ సింధూర్‌పై ప్రశంసలు
- అజిత్ ధోవల్
- ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు నష్టం జరిగిందని విదేశీ మీడియా ప్రచారం
- ఒక్క ఆధారం చూపించాలని అజిత్ దోవల్ సవాల్
- మన సైన్యం, బ్రహ్మోస్ ఉగ్రస్థావరాలను మట్టుబెట్టాయన్న దోవల్

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ దాడిలో భారత్‌కు నష్టం వాటిల్లిందంటూ విదేశీ మీడియా చేస్తున్న ప్రచారంపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ తీవ్రంగా స్పందించారు. పాకిస్థాన్ దాడుల్లో భారత్‌కు నష్టం జరిగిందని ఒక్క ఆధారం చూపించాలని ఆయన సవాల్ విసిరారు. చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించినట్లు చెప్పారు. మన సైన్యం పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలను మట్టుబెట్టిందని అన్నారు.
సామాజిక మాధ్యమాల్లో విదేశీ మీడియా చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు నష్టం వాటిల్లిందని చేస్తున్న ప్రచారం సరికాదని అన్నారు. అదే సమయంలో పాకిస్థాన్, పీవోకేలలో ఉగ్రవాద స్థావరాలను గుర్తించి మన సైన్యం కచ్చితత్వంతో దాడులు నిర్వహించిందని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించి ఫొటోలు కూడా బయటకు వచ్చాయని తెలిపారు. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా బయటకు రాలేదని, నిజంగానే నష్టం జరిగిందని భావిస్తే ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ఆయుధ సంపత్తిని దేశీయంగా రూపొందిస్తోందని అజిత్ దోవల్ తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్‌లోని పలు వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాయని అన్నారు. ఢిల్లీ లక్ష్యంగా పాకిస్థాన్ ప్రయోగించిన ఫతాహ్ 11 బాలిస్టిక్ క్షిపణులను భారత్ బలగాలు మధ్యలోనే సమర్థవంతంగా పేల్చివేశాయని తెలిపారు.

# వరదల్లో కొట్టుకుపోయిన రెండు కుటుంబాలు

150 కి.మీ దూరంలో మృతదేహాలు

హిల్‌స్టేట్ హిమాచల్ ప్రదేశ్ ను భారీ వర్షాలు అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు వరదలు సంభవించాయి. ఈ వరదలకు ఇళ్లు, రహదారులు, వంతెనలు కొట్టుకుపోయాయి. దాదాపు 100 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతయ్యారు. వారి కోసం రెస్క్యూ బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. కాగా, పది రోజుల క్రితం పంగ్లూడ్ గ్రామం లో వరదల కారణంగా రెండు కుటుంబాలకు చెందిన తొమ్మిది మంది గల్లంతయ్యారు. వారిలో నలుగురి మృతదేహాలను 150 కిలోమీటర్ల దూరంలోని జ్వాలాపూర్ లో అధికారులు గుర్తించారు. మరో ఐదుగురి ఆచూకీ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి జులై 6 నాటికి దాదాపు 23 ఆకస్మిక వరదలు సంభవించాయి. 19 క్లౌడ్ బరస్ట్‌లు , 16 చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి . ఈ ప్రకృతి విపత్తులో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ మరణించిన వారి సంఖ్య 91కి పెరిగినట్లు అధికారులు వెల్లడిరచారు. 34 మంది గల్లంతయ్యారు. మరో 130 మంది గాయపడ్డారు. మరోవైపు జులై 16వ తేదీ వరకూ హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. కాంగ్రా, సిర్మోర్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు జూలై 11 నుంచి 16 వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.





# నదిలో కూలిపోయిన పోలీస్ హెలికాప్టర్


- ఇద్దరు సీనియర్ పోలీస్ అధికారులు సహా ఐదుగురికి గాయాలు
- జోహోర్ లోని పులాయ్ నదిలో ఘటన
- మాక్ డ్రిల్ సమయంలో ఘటన చోటుచేసుకుందన్న మలేషియా పౌరవిమానయాన శాఖ

మలేషియాలోని జోహోర్ పులాయ్ నదిలో ఒక పోలీస్ హెలికాప్టర్ కుప్పకూలడంతో ఇద్దరు సీనియర్ పోలీస్ అధికారులతో సహా ఐదుగురు గాయపడ్డారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. మాక్ డ్రిల్ సమయంలో ఈ ఘటన జరిగినట్లు మలేషియా పౌర విమానయాన శాఖ తెలిపింది. మలేషియాతో కలిసి సింగపూర్, ఇండోనేషియా, థాయ్‌లాండ్‌లు మిత్సతోమ్ 2025 పేరుతో బహుపాక్షిక అణు భద్రతా పరిశోధనా కసరత్తు చేస్తున్నాయి. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఆయా దేశాలకు చెందిన పలు బృందాలు పాల్గొన్నాయి. ఈ క్రమంలో తంజుంగ్ కుపాంగ్ పోలీస్ స్టేషన్ నుంచి మలేషియాకు చెందిన ఎయిర్ బస్ (ఏఎస్ 355 ఎన్ హెలికాప్టర్) బయలుదేరింది. అయితే, ఇది గెలాంగ్ పటాలోని మలేషియా మారిటైమ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ (ఎంఎంఈఏ) జెట్టీ సమీపంలోకి వచ్చిన వెంటనే ప్రమాదానికి గురై నదిలో పడిపోయింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగి పైలట్‌తో సహా ఐదుగురిని రక్షించాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగి పైలట్‌తో సహా ఐదుగురిని రక్షించాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది.

# తుంగభద్ర ఎగువ కాలువకు నీటి విడుదల


- వాయనం సమర్పించిన బోర్డు అధికారులు
- సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచన

**బెంగళూరు:** తుంగభద్ర జలాశయం నుంచి ఎగువ కాలువ (హెచ్‌ఎల్‌సీ)కు గురువారం బోర్డు అధికారులు నీటిని విడుదల చేశారు. తుంగభద్ర బోర్డు సెక్రటరీ ఓఆర్‌కే రెడ్డి, ఎస్ఈ నారాయణ నాయక్, హెచ్‌ఎల్‌సీ ఈఈ చంద్రశేఖర్, డ్యాం స్విచ్ ఆన్ చేసి నీరు విడుదల చేశారు. అంతక ముందు బోర్డు అధికారులు డ్యాంపై పూజలు చేశారు. అనంతరం సంప్రదాయబద్ధంగా వాయనం వదిలారు. ఈ సందర్భంగా బోర్డు సెక్రటరీ ఓఆర్‌కే రెడ్డి మాట్లాడుతూ తుంగభద్ర ఎగువకాలువకు తొలుత 100 క్యూసెక్కుల నీరు వదిలి, తరువాత ప్రతి రెండు గంటలకోసారి నీరు పెంచుతామన్నారు. ఆంధ్ర, కర్ణాటక కోటా రెండు కలిపి నీరు విడుదల చేస్తామన్నారు. ఖరీఫ్ పంటల సాగుకు ఈనెల 10వ తేదీ నుంచి నవంబరు 30 వరకు దాదాపు 1300 క్యూసెక్కులు వదులుతున్నట్లు తెలిపారు. తుంగభద్ర జలాశయానికి ఎన్నడులేని విధంగా జూలై మొదటి వారంలోనే డ్యాంలో నీరు పూర్తిస్థాయిలో చేరడంతో నదికి నీటిని విడుదల చేశామన్నారు. డ్యాం గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 100టీఎంసీలు కాగా ప్రస్తుతం 80 టీఎంసీలకు కుదించినట్లు తెలిపారు. ప్రస్తుతం డ్యాంపై భాగంలో వర్షాలు బాగా కురుస్తున్న నేపథ్యంలో ఇన్‌ఫ్లో గణనీయంగా పెరిగిందన్నారు.
రైతులు సాగు విషయంలో నీరు వృథా చేయకుండా వాడుకోవాలన్నారు. 12వ తేదీ సాయంత్రం 6గంటల కల్లా ఆంధ్ర సరిహద్దులోని 105 కిలో మీటర్ వద్దకు తుంగభద్ర జాలాలు చేరుతాయన్నారు. పూజా కార్యక్రమంలో డ్యాం ఇంజనీర్లు, టీబీ డ్యాం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైల్వేలో 50 వేల ఉద్యోగాలకు త్వరలో వరుస నోటిఫికేషన్లు!

**అమరావతి :** నిరుద్యోగులకు రైల్వే శాఖ భారీ గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే వరుస నోటిఫికేషన్లు విడుదల చేసిన రైల్వేశాఖ.. 202526 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 50 వేల ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ఏడాది మొదటి 3 నెలల్లో ఇప్పటికే 9వేలకు పైగా నియామకాలకు నోటిఫికేషన్లు జారీ చేసింది. త్వరలోనే మిగితా ఉద్యోగాల భర్తీకి కూడా నోటిఫికేషన్లు విడుదల చేస్తామని వెల్లడిరచింది. ఈ ఏడాదికి మొత్తం 55,197 పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాదికి అంటే 202627 ఆర్థిక సంవత్సరానికి కూడా మరో 50 వేల రైల్వే పోస్టులను భర్తీ చేస్తామని తెలిపింది. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్‌ఆర్‌బీ) ద్వారా ఈ పోస్టులన్నీ భర్తీ చేస్తామని తెలిపింది. అన్ని నియామక పరీక్షలు (సీబీటీ) విధానంలో నిర్వహిస్తామని తెలిపింది. టెక్నికల్, నాన్‌టెక్నికల్, మినిస్టీరియల్, లెవల్ 1, ఇతర విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపింది. ఇటీవల అభ్యర్థుల గుర్తింపును ప్రామాణీకరించడానికి ఇటీవల ఆర్‌ఆర్‌బీ ఆధారిత ఆధార్ ప్రామాణీకరణను తప్పనిసరి చేసింది. ఎలక్ట్రానిక్ పరికరాల ద్వారా మోసాలకు పాల్పడే అవకాశాన్ని తొలగించడానికి ఆర్‌ఆర్‌బీల అన్ని పరీక్షా కేంద్రాలలో ఇప్పుడు జామర్‌లను 100 శాతం మోహరిస్తున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. నిజానికి, ఆర్‌ఆర్‌బీ పరీక్షలకు ఆర్‌ఆర్‌బీలు నిర్వహించడం చాలా ప్రణాళిక, సమన్వయంకు భారీ కసరత్తు చేయవల్సి ఉంటుంది. ఆర్‌ఆర్‌బీలు ఇటీవల అభ్యర్థుల నివాస స్థలాలకు దగ్గరగా పరీక్షా కేంద్రాలను కేటాయించడానికి చొరవ తీసుకున్నాయి. ఇందులో మహిళలు, ఆర్‌ఆర్‌బీ అభ్యర్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందుకోసం మరిన్ని పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. త్వరలో విడుదల చేయబోయే రైల్వే పోస్టులకు ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్ పాస్ అయిన అభ్యర్థులు అర్హులు. అభ్యర్థులు తమ ప్రాంతంలోని ఖాళీల వివరాలు నోటిఫికేషన్లలో తనిఖీ చేసుకున్న తర్వాతే అధికారిక ఆర్‌ఆర్‌బీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. ఉద్యోగాల వివరాలు, అర్హతలు, వేతనం, వయోపరిమితి వంటి వివరాలను నోటిషికేషన్‌లో తెలియజేస్తామని ఆర్‌ఆర్‌బీ తెలిపింది.







## బాలీవుడ్ పతనాన్ని చూసి జాగ్రత్త పడాలి

ఇప్పుడు జరుగుతున్నది బాగుంది కదా, టెన్షన్ ఎందుకనే ధోరణి పరిశ్రమలో బాగా పెరిగిపోయింది. దీని వల్ల క్వాలిటీ తగ్గిపోయి, ప్యాన్ ఇండియా మోజులో పడి విలువైన టైంని వృథా చేసుకోవడంతో పాటు దారుణమైన డిజాస్టర్లు చవి చూస్తున్న హీరోలు అంతకంతా పెరుగుతూ పోతున్నారు. దీనికి చిన్నా పెద్దా తేడా లేదు. దిల్ రాజు లాంటి అగ్ర నిర్మాతలు ఈ విషయంగా చెబుతున్న కొన్ని కఠిన వాస్తవాలు ఆలోచింపజేసేలా ఉన్నాయి. బాలీవుడ్ పతనాన్ని చూసి మనం జాగ్రత్త పడటం లేదని, మార్కెట్ కిందకు వెళ్లిపోవడాన్ని గుర్తించకపోతే భవిష్యత్ పరిణామాలు తీవ్రంగా ఉంటాయనే సూచన ఒక ఇంటర్వ్యూలో చేశారు. ఆయన చెప్పింది అక్షరాలా నిజం. ఎందుకంటే ఇదే దిల్ రాజు సంక్రాంతికి వస్తున్నాం రూపంలో ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ సాధించారు. కానీ కేవలం ఆరు నెలల కాలంలో గేమ్ ఛేంజర్, తమ్ముడు రూపంలో తీవ్ర నష్టాలు తెచ్చిన సినిమాలు ఇచ్చారు. విక్రమ్ తో కమల్ హాసన్ కంబ్యాక్ అయ్యారు, ఇక తిరుగు లేదని భావించిన వారు ఇండియన్ 2, థగ్ లైఫ్ ఫలితాలు చూశాక మాట్లాడలేదు. కూలీ క్రేజ్ రజనీకాంత్ వల్ల వచ్చిందనుకుంటే మరి లాల్ సలామ్ కు కనీస ఓపెనింగ్స్ ఎందుకు రాలేదు. మెగా 157ని ఎగబడి కొనేందుకు నెలకొన్న ఓటిటి పోటీ విశ్వంభరకు కనిపించలేదు. ఇలా చెప్పుకుంటూ బోలెడు ఉదాహరణలు ప్రత్యక్ష సాక్షాలుగా నిలుస్తాయి. బాలీవుడ్ ఒకప్పుడు గోల్డెన్ ఎరా చూసింది. మాస్, క్లాసు మెచ్చుకునే ఎన్నో గొప్ప క్లాసిక్స్ ఇచ్చారు. కానీ ఇప్పుడు ఏడాది అయిదారు బ్లాక్ బస్టర్స్ ఇవ్వడమే గగనమైపోయింది. హారర్ జానర్ మీద మితిమీరి ఆధారపడుతూ కామన్ ఆడియన్స్ ని పట్టించుకోవడం మానేశారు.




## నో ట్రైలర్.. షాక్ ఇవ్వనున్న కూలీ ?

ఆగస్ట్ 14 విడుదల కాబోతున్న కూలి మీద అంచనాల గురించి మళ్ళీ చెప్పడానికేం లేదు. తమిళనాడు హిస్టరీలోనే అత్యంత పెద్ద ఓపెనింగ్ వస్తుందనే నమ్మకంతో బయ్యర్లు ఎగబడి కొంటున్నారని చెన్నై టాక్. పోటీలో వార్ 2 ఉన్నప్పటికీ రజనీకాంత్ మేనియా ముందు ఎవరైనా నిలవడం కష్టమేనని ఫ్యాన్స్ అభిప్రాయం. కోలీవుడ్ వెయ్యి కోట్ల కలను సాధ్యం చేయబోయే మొదటి సినిమాగా దీని మీద మాములు బజ్ లేదు. అయితే నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ అభిమానులకు ఒక షాక్ ఇవ్వడానికి నిర్ణయం తీసుకుందని ఇన్ సైడ్ రిపోర్ట్. దాని ప్రకారం కూలి నుంచి ఎలాంటి టీజర్, ట్రైలర్ కానీ రావట. నేరుగా థియేటర్లలోనే చూడాలి. ప్రస్తుతం ఈ డెసిషన్ గురించి దర్శకుడు లోకేష్ కనగరాజ్ బృందం తర్జనభర్జనలు పడుతోందని సమాచారం. రజనీకాంత్, నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ లాంటి కాంబో చేతిలో ఉన్నప్పుడు ఎలాంటి వీడియో ప్రమోషన్ అవసరం లేదనేది సన్ అధినేతల అభిప్రాయమట. కానీ ఫ్యాన్స్ ఎగ్జైట్ మెంట్ ని కంట్రోల్ చేయడం చాలా కష్టం. ట్రైలర్ భోజనానికి ముందు పెట్టే సలాడ్ లాంటిది. ఎంత పెద్ద స్టార్ హీరో అయినా సరే ఇది చాలా కీలకం. కానీ కూలికి అలా చేయాలని అనుకోవడం వెనుక ఆలోచన ఎవరిదో కానీ ఒకవేళ నిజమైతే మాత్రం రిలీజ్ డేట్ దగ్గర పడే కొద్దీ హైప్ ఎక్కడికో వెళ్ళిపోతుంది. దీనికి సంబంధించిన పూర్తి క్లారిటీ రావాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాలి. జూలై నెలాఖరున చెన్నై నెహ్రు స్టేడియంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయబోతున్నారు. ఒకవేళ అక్కడ లాంచ్ చేస్తే సరే. లేదంటే ఇంక రాదనే అనుకోవాలి. ఆగస్ట్ 7 హైదరాబాద్ లో మరో వేడుక ప్లాన్ చేస్తున్నారని తెలిసింది.

## వివాదాల 'బ్యాడ్ గర్ల్' వచ్చేస్తోంది



అదేంటి సిద్ధూ జొన్నలగడ్డ బ్యాడ్ యాస్ గురించి ఇవాళ విన్నాం కానీ ఈ బ్యాడ్ గర్ల్ ఎవరనుకుంటున్నారా. ఇది వేరే మ్యాటర్ లెండి. కోలీవుడ్ బాలీవుడ్ కల్ట్ దర్శకులుగా పేరున్న వెట్రిమారన్, అనురాగ్ కశ్యప్ నిర్మాతలుగా మారి తీసిన ఈ సినిమా టీజర్ వచ్చి ఏడాది దాటేసింది. అయితే కంటెంట్ వివాదాస్పదంగా ఉండటంతో సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు వచ్చాయి. వర్షా భరత్ అనే మహిళా దర్శకురాలిని ఈ సినిమా ద్వారా పరిచయం చేస్తున్నారు. టైటిల్ రోల్ అంజలి శివరామన్ పోషించగా ఒకప్పటి హీరోయిన్ భానుప్రియ చెల్లెలు శాంతిప్రియ ఈ చిత్రంతో రీ ఎంట్రీ ఇస్తున్నారు. దీని వెనుక ఇంత కథ ఉంది. అప్పటి నుంచే ఈ బ్యాడ్ గర్ల్ సెన్సార్ చిక్కులో పడిరది. ఒక కులాన్ని కించపరిచే విధంగా ఇందులో సన్నివేశాలు ఉన్నాయంటూ పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో పాటు అధికారులకు సైతం అదే అనిపించడంతో రిలీజ్ ఆగిపోయింది. ఎట్టకేలకు వాళ్ళు చెప్పిన కట్స్, మార్పులకు ప్రొడ్యూసర్లు ఒప్పుకోవడంతో రూట్ క్లియర్ అయ్యింది. సెప్టెంబర్ 5 బ్యాడ్ గర్ల్ తమిళంతో పాటు తెలుగు, హిందీ, మలయాళంలో రిలీజ్ చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. విపరీతమైన కట్టుబాట్లు ఉండే కుటుంబంలో పుట్టి పెరిగిన ఒక అమ్మాయి ప్రేమ, వైవాహిక జీవితంలో జరిగిన ఘటనల ఆధారంగా దీన్ని తెరకెక్కించారు. చెన్నై టాక్ ప్రకారం ఎన్ని కత్తిరింపులు చేసినా బ్యాడ్ గర్ల్ విడుదల తర్వాత కాంట్రావర్సీలు తలెత్తుతాయట. మొన్న ఫిబ్రవరి నెలలో రోస్టర్ డామ్ ఫిలిం ఫెస్టివల్ లో ఈ సినిమాను ప్రదర్శిస్తే అక్కడ ప్రశంసలు అందుకుంది. అయితే సంప్రదాయాల్లో తప్పులను ఎత్తి చూపించే ఇలాంటి కంటెంట్ ని మన ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో చూడాలి.



## రామాయణం-1 రావణుడి పాత్ర అంతేనా?

మనకున్న గొప్ప పురాణ గాథల్లో ఒకటైన 'రామాయణం' మీద వివిధ భాషల్లో ఎన్నో సినిమాలు వచ్చాయి. ముఖ్యంగా తెలుగులో అద్భుతమైన చిత్రాలను అందించారు ముందు తరం దర్శకులు. ఈ తరం ప్రేక్షకులు కూడా బాగా కనెక్ట్ అయ్యే ఆ కథను తీసుకుని ఓం రౌత్, ప్రభాస్ కలిసి సినిమా చేస్తుంటే అమితాసక్తి వ్యక్తమైంది. కానీ వీరి కలయికలో వచ్చిన 'ఆదిపురుష్' ఒక చేదు జ్ఞాపకంగా మారింది. గొప్ప కథను చెడగొట్టారంటూ తీవ్ర విమర్శలే ఎదుర్కొంది 'ఆదిపురుష్' టీం. ఐతే ఆ సినిమా తెరకెక్కుతుండగానే.. రామాయణం మీద మరో సినిమాకు సన్నాహాలు మొదలయ్యాయి. కొన్నేళ్ల పాటు ప్రి ప్రొడక్షన్ పనులు చేశాక.. గత ఏడాదే ఈ చిత్రాన్ని సెట్స్ మీదికి తీసుకెళ్లారు. నేరుగా 'రామాయణం' అనే పేరు పెట్టే ఈ సినిమా తీస్తున్నారు.ఇందులో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్న సంగతి తెలిసిందే. ఇటీవలే రిలీజైన 'రామాయణం' ఫస్ట్ గ్లింప్స్‌కు మంచి రెస్పాన్సే వచ్చింది. సినిమా మీద అంచనాలు పెరిగిపోయాయి. రామాయణం ప్రధాన పాత్రధారుల పాత్రల్లో అమితాసక్తి రేకెత్తిస్తున్నది రావణుడి పాత్రే. బేసిగ్గానే ఆ పాత్ర క్యూరియస్‌గా అనిపిస్తుంది. పైగా 'కేజీఎఫ్'తో దేశవ్యాప్తంగా తిరుగులేని పాపులారిటీ సంపాదించిన యశ్ ఆ పాత్రను చేస్తుండడంతో దీని కోసం అందరూ ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఈ పాత్రకు పర్ఫెక్ట్ కాస్టింగ్ అనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఐతే ఈ పాత్ర మీద మరీ ఎక్కువ అంచనాలు పెట్టుకుని 'రామాయణం: పార్ట్-1' చూడడానికి వెళ్తే నిరాశ తప్పదన్నది చిత్ర వర్గాల సమాచారం. వచ్చే దీపావళికి రిలీజ్ కానున్న రామాయణం-1లో రావణుడి పాత్ర 15 నిమిషాలు మాత్రమే ఉంటుందట. తొలి భాగంలో రాముడు, సీతల పుట్టుకతో మొదలుపెట్టి.. వారి పెళ్లి, అరణ్య వాసం వరకు చూపిస్తారట. సినిమా చివర్లో రావణుడి పాత్రను ప్రవేశ పెట్టి సీతను ఎత్తుకు పోయే సన్నివేశం దగ్గర పార్ట్-1ను ముగిస్తారట.

## మహేష్ అభిమానులకు 'అతడు' టెన్షన్




సూపర్ స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు ఆగస్ట్ 9 గ్రాండ్ గా సెలెబ్రేట్ చేసుకునేందుకు ఫ్యాన్స్ రెడీ అవుతున్నారు. అతడు రీ రిలీజ్ ని అదే డేట్ కి ఫిక్స్ చేసుకోవడంతో ఖలేజా, పోకిరి రికార్డులు బద్దలు కావొచ్చనే నమ్మకంతో ఎదురు చూస్తున్నారు. బిజినెస్ పరంగా మంచి క్రేజ్ వచ్చింది. కనీసం వారం పది రోజులు సాలిడ్ రన్ దక్కుతుందనే కాన్ఫిడెన్స్ తో బయ్యర్లు పెద్ద రేట్లే ఆఫర్ చేశారట. అయితే అనౌన్స్ చేసిన నాటికి ఇప్పటికి పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయి. ఎవరూ బ్రేక్ చేయలేని మైలురాళ్ళు అతడు నమోదు చేస్తుందనుకుంటే ఇప్పుడు రకరకాల కారణాలు అడ్డుపడేలా ఉన్నాయి. అవేంటో చూద్దాం. జూలై 24 విడుదల కాబోతున్న హరిహర వీరమల్లుకు మెయిన్ సెంటర్స్ లో కనిష్టంగా మూడు వారాలకు సరిపడా థియేటర్ అగ్రిమెంట్లు జరుగుతున్నాయట. జూలై 31 రిలీజ్ కానున్న కింగ్డమ్ కూడా ఇదే సూత్రాన్ని పాటిస్తోంది. అంటే ఆగస్ట్ 13 దాకా సాలిడ్ స్క్రీన్లను దాని కోసం హోల్డ్ చేస్తారు. ఇవి కాకుండా అజయ్ దేవగన్ సన్నాఫ్ సర్దార్ 2, జాన్వీ కపూర్ పరం సుందరిలు జూలై 25నే వస్తున్నాయి. వీటి ప్రభావం ఏపీ, తెలంగాణ కాదు కానీ ఇతర రాష్ట్రాలు, ఓవర్ సీస్ లో ఉంటుంది. సో అతడు యునానిమస్ గా అన్ని చోట్ల చెప్పుకోదగ్గ కౌంట్ లో థియేటర్లు దక్కించుకుంటేనే రికార్డులు సాధ్యమవుతాయి. మరి ఇంతటి కాంపిటీషన్ మధ్య ఆలా సాధ్యమా అంటే ఏమో చెప్పలేం. హక్కులు కొన్న డిస్ట్రిబ్యూటర్ మాత్రం ఇవన్నీ చూస్తూ భారీ లాభాలు వస్తాయా లేదా అనే అనుమానంతో కొంత ఆందోళన పడుతున్నారని ట్రేడ్ టాక్.



## తెలంగాణ సంస్కృతి నేపథ్యంగా..

లెలిజాల రవీందర్, రితికా చక్రవర్తి హీరో హీరోయిన్ లుగా నటిస్తున్న సినిమా 'రాజు గాని సవాల్'. ఈ చిత్రాన్ని లెలిజాల కమల ప్రజాపతి సమర్పణలో, ఎల్ ఆర్ ప్రొడక్షన్ బ్యానర్ పై లెలిజాల రవీందర్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా రక్షా బంధన్ పండుగ సందర్భంగా ఆగస్టు 8న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు సిద్ధమవుతోంది. 'రాజు గాని సవాల్' సినిమా టీజర్ ను వర్సటైల్ యాక్టర్ జగపతి బాబు రిలీజ్ చేశారు. అనంతరం ఫిల్మ్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ప్రముఖ నిర్మాత దామోదర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ - "సోదర, సోదరి సెంటిమెంట్ సినిమాలను మన ప్రేక్షకులు అద్భుతంగా ఆదరిస్తారు. ఈ సినిమా కూడా అలాంటి మంచి సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నా"అని అన్నారు. హీరో లెలిజాల రవీందర్ మాట్లాడుతూ - "సోదర, సోదరి మధ్య బంధం ఎలా ఉంటుంది, అలాగే కుటుంబంలోని బంధాలు ఎలా ఉంటాయి, స్నేహితుల మధ్య ఉన్న అనుబంధం ఎలా ఉంటుందని ఈ సినిమాలో చూపించాం. తెలంగాణ సంస్కృతి నేపథ్యంగా సాగే క్లాసిక్ మూవీ ఇది"అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, బాపిరాజు, తరుణిక, రితికా చక్రవర్తి, రవీందర్ బొమ్మకంటి, పద్మ పాల్గొన్నారు.

## ప్రతి ప్రేక్షకుడిలో స్ఫూర్తినింపే చిత్రం



5వ శతాబ్దం నుండి 12వ శతాబ్దం వరకు నలందా విశ్వ విద్యాలయం బ్యాక్‌గ్రౌండ్‌లో భారతదేశంలో జరిగిన కొన్ని చరిత్ర లో రాని నిజ జీవితాల కథనాలతో ఇంగ్లీష్, తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ,మలయాళ భాషల్లో వస్తున్న చిత్రం 'గేమ్ అఫ్ చేంజ్'. జాతీయ, అంతర్జాతీయ నటీ నటులతో సిద్ధార్థ్ రాజశేఖర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో మలయాళ దర్శకుడు సిధిన్ దర్శకత్వంలో సిద్ధార్థ్ రాజశేఖర్, మీనా చాబ్రియా నిర్మించిన అంతర్జాతీయ చిత్రమిది. ఫస్ట్ కమ్యూనిటీ బేస్డ్ మూవీగా తెరకెక్కిన 'గేమ్ ఆఫ్ ఛేంజ్' సినిమా త్వరలో థియేటర్స్‌తో పాటు ఓటీటీలోనూ రిలీజ్ కు సిద్ధమవుతోంది. ఈ మూవీని మీడియాకు ప్రత్యేకంగా ప్రదర్శించారు. అనంతరం జరిగిన ప్రెస్ మీట్‌లో చిత్ర యూనిట్ పాల్గొని సినిమా విశేషాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత, కథానాయకుడు సిద్ధార్థ్ రాజశేఖర్ మాట్లాడుతూ "భారతదేశ చరిత్రలో కుమార గుప్తుడు నిర్మించిన నలందా విశ్వవిద్యాలయం బ్యాక్‌గ్రౌండ్‌లో జరిగిన కొన్ని నిజ జీవితాల కథనాలతో ఈ చిత్రం రూపొందించాము. అన్ని వయ సు ప్రేక్షకుల కోసం తెరకెక్కించాము. ఈ సినిమా చూస్తున్నంత సేపు మనం ఎందుకు జీవితంలో సాధించలేము అనే పట్టుదల మొదలవుతుంది. కష్టాన్ని ఎదుర్కొన్నప్పుడే మనం జీవితంలో ఎదుగుతామని చెప్పే చిత్రమిది"అని అన్నారు. మరో నిర్మాత మీనా చాబ్రియా మాట్లాడుతూ "ఇండియాలో ఇప్పటివరకు ఎవరూ చేయని సాహసం చేశాం. గేమ్ ఆఫ్ ఛేంజ్ సినిమాకు సీక్వెల్స్ కూడా ఉంటాయి"అని తెలిపారు.

